సాక్షి 24|7

వికారాబాద్

శుక్రవారం 5-1-2018



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి



పలుచబడ్డ గొర్రెల మంద

మందగమనం!

- 10,954 యూనిట్లకు ఇచ్చింది 3,550 యూనిట్లే
- రాష్ట్రంలో 26వ స్థానంలో నిలిచిన జిల్లా
- మూడు మండలాల్లో ఇప్పటికీ ప్రారంభం కాని పథకం
- బషీరాబాద్‌లో 80 శాతం జీవాలు మాయం
- ప్రభుత్వానికి నిఘా వర్గాల నివేదిక

నత్తనడకన గొర్రెల పంపిణీ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం జిల్లాలో మూడడుగులు ముందుకు.. ఆరడుగులు వెనక్కి అనేలా సాగుతోంది. వచ్చే మార్చినాటికి 10,954 యూనిట్లు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఇప్పటివరకు కేవలం 3,550 యూనిట్లు మాత్రమే అందజేశారు. అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో 7,404 మంది జీవాల కోసం ఎదురుచూస్తున్నారు. తాండూరు, యాలాల, బంట్వారం మండలాల్లో పథకం ఇప్పటికీ ప్రారంభం కాలేదు. దీనికి తోడు ప్రభుత్వం అందజేస్తున్న గొర్రెలు మృత్యువాత పడుతుండటంతో మంద పలుచగా మారుతోంది.

బషీరాబాద్(తాండూరు):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం జిల్లాలో 'మంద'గించింది. ఆరు నెలల క్రితం ప్రారంభమైన ఈ పథకం 'మూడడుగులు ముందుకు ఆరడుగులు వెనక్కి' అనే చందంగా సాగుతోంది. జిల్లాలో వచ్చే మార్చి నాటికి 10,954 మంది లబ్ధిదారులకు జీవాలు పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 3,550 మందికి మాత్రమే ఇచ్చి రాష్ట్రంలో 26వ స్థానంలో

మిగతా 2వ పేజీలో ▶

ఎన్నికలకు సిద్ధంగా ఉండండి

- విజయమే లక్ష్యంగా పనిచేయండి
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- టీఆర్‌ఎస్ శ్రేణులకు మంత్రి మహేందర్‌రెడ్డి పిలుపు
- తాండూరులో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

తాండూరు:

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన టీఆర్‌ఎస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ జిల్లా పరిశీలకులు గంగాధర్‌గౌడ్, నాగేందర్‌గౌడ్ ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వికారాబాద్ జిల్లా ఏర్పడ్డాక శరవేగంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో విజయమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకపోయినా ప్రజల మధ్య ఉంటూ.. వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని తెలిపారు. కొందరు నాయకులు ఎన్నికల సమయంలో కనిపించి హడావుడి చేసి వెళతారని, ప్రజలు వారిని నమ్మే పరిస్థితిలో లేరని విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శంగా ఉందని తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలు ప్రజాదరణ పొందాయని స్పష్టంచేశారు. కులవృత్తులను ప్రోత్సహిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. తాండూరులో ఔటర్ రింగ్‌రోడ్డు, డబుల్ బెడ్రూమ్, మిషన్ భగీరథ పనులను నిర్దిష్ట కాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి

మిగతా 2వ పేజీలో ▶

వివక్షను తరిమేద్దాం

- మహిళలు, బాలికలపై వేధింపులు అరికడదాం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ వెంకటరత్నం
- మహిళా చట్టాలపై అవగాహన సదస్సు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వెంకటరత్నం

తల్లిగర్భంలో పడిన రోజునుంచి కాటికి చేరే వరకూ మహిళలు వివక్షకు గురవుతున్నారని, ఈ అసమానతను తరిమేసేందుకు ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం అన్నారు. వెనకబడిన ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్యవివాహాలు, శిశు విక్రయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించేందుకు వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని గురువారం ఆమె జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. –అనంతగిరి

వివరాలు 10లో ▶



మాట్లాడుతున్న సబితారెడ్డి

ఒక్కడిని ఓడించేందుకు..

10మంది మంత్రులా?

- కొడంగల్‌లో ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- వికారాబాద్- తాండూరు రోడ్డే ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం
- దళితులు, గిరిజనులు, ఆదివాసీలను విడదీసిన ఘనత కేసీఆర్‌కే దక్కింది: మాజీ హోంమంత్రి సబితారెడ్డి

తాండూరు రూరల్:

ఎమ్మెల్యే రేవంత్‌రెడ్డి ఒక్కడిని ఓడించేందుకు పది మంది మంత్రులు విస్తృతంగా పర్యటిస్తున్నారని మాజీ హోం మంత్రి సబితారెడ్డి అన్నారు. ఓ వ్యక్తి గత కార్యక్రమంలో పాల్గొనేందుకు వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కోట బాసుపల్లికి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. కొడంగల్‌లో ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. వికారాబాద్- తాండూరు రోడ్డే టీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. తెలంగాణ వచ్చి మూడున్నరేళ్లు గడుస్తున్నా ఏమార్పు కనిపించడం లేదన్నారు. నగరంలో మెట్రో, సాగునీటి ప్రాజెక్టులు, 24 గంటల విద్యుత్ కాంగ్రెస్ పార్టీ ప్రారంభించినవేనని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రచార ఆర్భాటం తప్ప ఫలితాలు కనిపించడం లేదన్నారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను విడదీసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు సరిగ్గాలేవని, సైన్స్ కాంగ్రెస్ తరలిపోవడమే దీనికి నిదర్శనమని స్పష్టంచేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం ఇప్పట్లో పూర్తికాదని తేల్చిచెప్పారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి భూములు అమ్మి, వచ్చిన డబ్బులను ఉత్తర తెలంగాణకు ఖర్చు పెడుతున్నారని ఆరోపించారు.

2019లో కాంగ్రెస్‌దే అధికారం...

2019 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సబితారెడ్డి అన్నారు. దక్షిణ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ధీమా

మిగతా 2వ పేజీలో ▶

FOCUS

అంగన్‌వా డీలా!

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు.

వివరాలు 7లో ▶

మందగమనం!

▶ మొదటి పేజీ తరువాయి

నిలిచింది. దీంతో గొల్ల, కురుమలను లక్షాధికారును చేయాలన్న ప్రభుత్వ లక్ష్యం అధికారుల నిర్లక్ష్యంతో నీరుగారుతోంది. ఇచ్చిన గొర్రెలు అనారోగ్యంతో ఒక్కొక్కటిగా మృత్యువాత పడుతుండటంతో ఆందోళన చెందిన లబ్ధిదారులు ఉత్పత్తికి(లాంబింగ్స్) ముందే సంతలో అగ్గువ ధరలకు అమ్ముకున్నారు. దీంతో గొర్రెల పథకం అమలు ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోయింది. జిల్లాలోని 311 గొల్లకుర్మ సంఘాల్లో 22,068 మంది సభ్యులుగా ఉన్నారు. వీరిలో 2017– 18 సంవత్సరానికి(డిసెంబర్ వరకు) మొదటి దఫా కింద వికారాబాద్, తాండూరు, కొడంగల్, పరిగి నియోజక వర్గాల్లో 3,550 యూనిట్ల గొర్రె పిల్లలను పంపిణీ చేసింది. ఇప్పటికే ఎంపికైన 18,518 మందికి జీవాలు పంపిణీ చేయాల్సి ఉంది. ఇంతవరకు తాండూరు, యాలాల , బంట్వారం మండలాల్లో పథకం ప్రారంభానికే నోచుకోలేదు. ప్రభుత్వం ఒక్కో లబ్ధిదారుడికి 21 గొర్రెలను అందజేస్తోంది. ఇందులో ఒక యూనిట్ విలువ రూ.1.26 లక్షలతో లాటరీ పద్ధతిలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసింది. దీంట్లో లబ్ధిదారుడి వాటా రూ.32,750 చెల్లించగా, ప్రభుత్వం రూ.93,250 సబ్సిడీ ఇచ్చింది. ఇలా ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 74,550 గొర్రెపిల్లలను పంపిణీ చేసింది. గత ఆరు నెలలుగా ఈ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. అయితే ఈ సంవత్సరం మార్చి వరకు 10,954 యూనిట్లను పంపిణీ చేయాల్సి ఉండగా కేవలం 3,550 యూనిట్ల గొర్రెలను మాత్రమే అందజేశారు. అధికారులు ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో 7,404 మంది సబ్సిడీ గొర్రెల కోసం ఎదురు చూస్తున్నారు.

బషీరాబాద్‌లో గొర్రెలు మాయం..

బషీరాబాద్ మండలంలో గొర్రెల పథకం అభాసు పాలైంది. జిల్లాలో మొదటి దఫాగా బషీరాబాద్ మండలం కొర్విచెడ్ గ్రామంలో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. మండలంలోని అన్ని గ్రామాల్లో గత ఏడాది జూన్ చివరి వారంలో 368 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేసింది. ఇందులో 7,360 ఆడ గొర్రె పిల్లలు కాగా, 368 పొట్టేళ్లు ఉన్నాయి. ఇదిలా ఉండగా గొర్రెలను పంపిణీ చేసిన కొద్ది రోజులకే చిటుకు, పారుడు వంటి రోగాల బారిన పడి వందల సంఖ్యలో మృతి చెందాయి. దీంతో భయపడిన లబ్ధిదారులు తాము చెల్లించిన డబ్బులు వచ్చినా చాలనుకుని మందలకు మందలే అమ్మేశారు. దీనిపై పత్రికల్లో కథనాలు రావడంతో ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా థర్డ్ పార్టీతో విచారణ జరిపించింది. అలాగే ప్రభుత్వ నిఘా వర్గాలు కూడా విచారణ జరుపగా కఠోర వాస్తవాలు వెలుగుచూశాయి. ఒక్క బషీరాబాద్ మండలంలోనే 80శాతం మంది లబ్ధిదారులు గొర్రెలను విక్రయించినట్లు ప్రభుత్వానికి నివేదించారు. ఇలా జిల్లా మొత్తంలో 71వేల గొర్రెలను పంపిణీ చేస్తే ఇప్పటి వరకు వాటి నుండి ఉత్పత్తి(లాంబింగ్స్)అయిన గొర్రె పిల్లల సంఖ్య అధికారుల గణాంకాల ప్రకారం కేవలం 7,100గా నమోదైంది. దీన్నిబట్టి జిల్లాలో గొర్రెల పంపిణీ పథకం ఎంత ఘోరంగా ఉందో అర్థమవుతోంది.

21 జీవాలకు 12 మిగిలాయి



ప్రభుత్వం గతేడాది జూన్‌లో 21 గొర్రెలు ఇచ్చింది. అయితే ఇక్కడి వాతావరణం అనుకూలించక 9 జీవాలు చనిపోయాయి. వాటికి ఇప్పటి వరకు ఇన్సూరెన్స్ రాలేదు. మిగిలిన 12 గొర్రెలను కాపడుకుంటే ఆరు నెలలకు 4 పిల్లలు పుట్టాయి. ఇంకా కొన్ని గొర్రెలు రోగాలతో బాధపడుతున్నాయి. ఇవి ఎప్పుడు చనిపోతాయో తెలియడం లేదు. సకాలంలో డాక్టర్లు వైద్యం అందించడంలేదు.

– మల్లప్ప, జీవన్గీ

ఇప్పటికీ అందలేదు



నేను గొల్లకుర్మ సంఘంలో సభ్యుడిని. నాకు డిసెంబర్‌లోనే గొర్రెలు అందజేస్తామని చెప్పారు. ఇందుకోసం నా వాటాగా రూ.32,750 డబ్బులు కట్టడానికి సిద్ధంగా ఉన్నా. కానీ అధికారులు ఏ విషయం కూడా చెప్పడం లేదు. మిగిలిన వారికి త్వరగా పంపిణీ చేయాలి. జీవాలకు రోగాలు వస్తే పశువైద్యాధికారులు వెంటనే స్పందించేలా చర్యలు చేపట్టాలి. లేదంటే కాపరులు తీవ్రంగా నష్టపోతారు.

– నర్సింహులు, కుర్మ రైతు, జీవన్గీ

లక్ష్యం చేరుకుంటాం

జిల్లాలో అనుకున్న మేర లక్ష్యాన్ని చేరుకోవడంలో కొంత వెనకబడ్డ మాట వాస్తవం. దిగుమతి చేసుకోవడానికి గొర్రెలు దొరకకపోవడంతో సమస్య ఎదురవుతోంది. మార్చి వరకు జిల్లాలో మిగిలిన 7,404 యూనిట్లు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అయితే గొర్రెల ఉత్పత్తిలోనూ మన జిల్లా వెనకబడి పోయింది. దీనికి చాలా రకాల సమస్యలు ఉన్నాయి. రైతులకు పశుపోషణపై అవగాహన కల్పిస్తాం.

– వసంత కుమారి, జిల్లా పశువైద్యాధికారి

ఎన్నికలకు సిద్ధంగా ఉండండి



హాజరైన టీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు

▶ మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. తాండూరులో టీఆర్‌ఎస్ పటిష్టంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధికి మంత్రి మహేందర్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఇప్పటికే బ్లడ్ బ్యాంకు, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. త్వరలోనే ఐసీయూ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీఆర్‌ఎస్ జిల్లా పరిశీలకుడు, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ మాట్లాడుతూ.. 70 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతాంగానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్న ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కిందన్నారు. నాలుగు రోజులుగా సాగుకోసం రైతులకు నిరంతర విద్యుత్ అందుతోందని తెలిపారు. తెలంగాణ ఏర్పడ్డాకా రూ.1.40 లక్షల కోట్ల బడ్జెట్‌తో అన్నివర్గాలకు మేలు చేస్తున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల విద్యార్థులు చదువుకునేందుకు గురుకులాలను నెలకొల్పి నాణ్యమైన విద్య అందిస్తున్నామని స్పష్టంచేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. తాండూరులో ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని, తర్వాత ప్రశాంతంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, తాండూరు మండల జెడ్పీటీసీ సభ్యుడు రవిగౌడ్, ఎంపీపీ లక్ష్మమ్మ, తాండూరు పట్టణ, మండల అధ్యక్షులు అబ్దుల్‌రవూఫ్, రాందాస్, బషీరాబాద్ మండల అధ్యక్షుడు వెంకట్‌రాంరెడ్డి, పెద్దేముల్ మండల అధ్యక్షుడు కొవూర్ శ్రీను, జిల్లా పశుగాణాభివృద్ధి సంస్థ చైర్మన్ నారాయణరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రిక విజయలక్ష్మి, కౌన్సిలర్లు పట్లోళ్ల నర్సింహులు, జుబేర్‌లాలా, పరిమళ, శోభారాణి, అబ్దుల్ ఖవి, రజాక్, నాయకులు ఇందర్‌చెడ్ రాజు, మాణిక్‌రెడ్డి, బిచ్చప్ప, హరిసూదన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఒక్కడిని ఓడించేందుకు..

▶ మొదటి పేజీ తరువాయి

వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 70 మందికి పైగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణామాఫీ చేస్తామని తెలిపారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి అదనంగా ఒక్క గది కేటాయిస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపులు సహజమేనని.. ఎన్నికలు వచ్చినప్పుడు పార్టీ విజయం కోసం అంతా కలిసి పని చేస్తామని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌చారి, నర్సింహులు, కౌన్సిలర్లు రవి, శ్రీను తదితరులు ఉన్నారు.

రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలి



మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ జేసీ సంధ్యారాణి

అనంతగిరి(వికారాబాద్): జిల్లాలో ప్రజలకు అందించే రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేయాలని ఇన్‌చార్జ్ జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం వికారాబాద్, నవాబ్‌పేట, మర్పల్లి, కోట్‌పల్లి, మండలాల రేషన్ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి నెల 16 నుంచి 18వ తేదీలోపు ఆర్‌ఓ డీడీలు చెల్లించాలని సూచించారు. 18 నుంచి 30వ తేదీ లోపు గోదాముల నుంచి రేషన్ షాపులకు సరుకులు తరలించాలని తెలిపారు. ఒకటో తేదీ నుంచి 15వ తేదీవరకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఈ సందర్భంగా పలువురు డీలర్లు తమకు ఎదురవుచున్న సమస్యలను వివరించారు. వీటిని పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో డీసీఎస్‌ఓ పద్మజ, సివిల్ సప్లయ్ డీఎం ప్రవీణ్‌కుమార్, ఏఎస్‌ఓ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి చాలా గొప్పది



బొప్పునారం గ్రామస్తులతో సీఐ రాంచంద్రయ్య

బంట్వారం(వికారబాద్): భారత దేశ సంస్కృతి చాలా గొప్పదని, భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమని సికింద్రాబాద్ రైల్వే సీఐ రాంచంద్రయ్య స్పష్టంచేశారు. బొప్పునారం గ్రామానికి చెందిన మైనార్టీ యువకుడు ఖైరత్ గురువారం వెంకటాపూర్ దర్గా వద్ద విందు ఏర్పాటు చేశారు.

దీనికి కులమతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, భగవంతుడు కూడా ఒక్కడేనని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మహేందర్‌గౌడ్, మహిపాల్‌యాదవ్, నర్సింహారెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభుడి సేవలో ప్రముఖులు



అనంతగిరి పుణ్యక్షేత్రానికి వచ్చిన ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సతీమణి తదితరులు

అనంతగిరి: వికారాబాద్ జిల్లా అనంతగిరిలో వెలిసిన పద్మనాభస్వామిని ఉమ్మడి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేశ్‌రంగనాథ్ సతీమణి కల్పన, పలువురు న్యాయమూర్తుల సతీమణులు గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి శేషవస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాన అర్చకుడు సీతారామాచార్యులు స్వామివారి మహత్యం, ఆలయ విశిష్టతను వారికి వివరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

నేటి నుంచి ఎన్‌జీఆర్‌ఐలో క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్

ఉప్పల్: శనివారం నుంచి నాలుగు రోజుల పాటు ఉప్పల్ జాతీయ భూ భౌతిక పరిశోధన సంస్థ ఆవరణలో శాంతిస్వరూప్ భాట్‌నగర్ మెమోరీయల్ క్రికెట్, వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్త దేవేందర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమ ప్రారంభానికి ముఖ్య అతిధిగా ప్రముఖ క్రికెటర్ అంబటి రాయుడు హాజరవుతున్నట్లు తెలిపారు.

6న అన్నమయ్య కీర్తనల సంకీర్తనార్చన

సాక్షి,హైదరాబాద్: నల్లకుంటలోని శ్రీసాయి శృతి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారితో ఈ నెల 6న 'సంకీర్తనార్చన' నిర్వహించనున్నారు. హబ్సిగూడలోని శ్రీవరసిద్ధి వినాయ క ఆలయ ప్రాంగణంలో సాయం త్రం 6 గంటలకు సంకీర్తనార్చన కార్యక్రమం ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

సంగీత విద్యాలయం వార్షికోత్సవం రేపు

సాక్షి,హైదరాబాద్: శ్రీ సరస్వతి సంగీత విద్యాల యం 62వ వార్షికోత్సవం ఈనెల 6న నిర్వ హించ నున్నట్లు సంగీత విద్యాలయం ప్రి న్సిపాల్ పోపూరి శ్రీనివాస్ శర్మ గురువారం తెలిపారు. సాయినగర్ కాలనీలో గల శిరిడీ సాయి మందిరంలో గల ధ్యాన మందిరంలో సా.5 గంటలకు ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

స్వచ్ఛసర్వేక్షణ్‌కు సై అనండి

సాక్షి,హైదరాబాద్: ఈ సంవత్సరం స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌ల్లో నగరానికి ఉత్తమ స్థానం లభించేందుకు నగర ప్రజలు సహకరించాలని జీహెచ్‌ఎంసీ కోరుతోంది. త్వరలో నగరంలో పర్యటించనున్న స్వచ్ఛసర్వేక్షణ్ ప్రతినిధి బృందం ప్రజలను వివిధ ప్రశ్నలు అడగనుందని తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

- మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ సమీపంలో ఘటన
- మృతులు షాబాద్ మండలవాసులు



మాధవరెడ్డి, పూర్ణచందర్‌రావు మృతదేహాలు



మృతదేహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

షాబాద్(చేవెళ్ల): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందిన సంఘటన గురువారం మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు.. షాబాద్ మండలం సంకేపల్లిగూడకు చెందిన కాల్వ మాధవరెడ్డి(56) తన కారులో స్నేహితుడైన సర్దార్‌నగర్‌కు మలిపెద్ది పూర్ణచందర్‌రావు(59)తీసుకుని మహబూబ్‌నగర్‌కు బయలుదేరాడు. 44వ జాతీయ రహదారిపై మార్గమధ్యలోని బాలానగర్ సమీపంలోని ఓ పరిశ్రమ వద్ద కారు అదుపుతప్పి డీవైడర్‌ను ఢీకొని కుడివైపు రహదారిలోకి దూసుకెళ్లింది. అదే సమయంలో మహబూబ్‌నగర్ నుంచి వేగంగా వస్తున్న లారీ వీరి కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న మాధవరెడ్డి, పక్క సీట్లో ఉన్న పూర్ణచందర్‌రావు తీవ్రంగా గాయపడి మృతిచెందారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం నరేందర్‌రెడ్డి షాద్‌నగర్ ఆస్పత్రిలో మృతదేహాలను పరిశీలించి కుటుంబీకులను పరామర్శించారు.

ఫెర్టిలైజర్ షాపులో చోరీ

- రూ. 1.27 లక్షల అపహరణ
- పక్కనున్న హార్డ్‌వేర్ దుకాణంలోనూ రూ. 100 చోరీ
- తలుపులు కాల్చి లోపలికి చొరబడిన దొంగలు



దొంగలు కాల్చేసిన తలుపులు



చోరీకి గురైన ఫెర్టిలైజర్ షాపు

నవాబుపేట(వికారాబాద్): గుర్తుతెలియని దుండగులు ఓ ఫెర్టిలైజర్ షాపు తలుపులు ధ్వంసం చేసి అందులో ఉన్న రూ.1.27 లక్షలు అపహరించారు. దీంతోపాటు పక్కనే ఉన్న హార్డ్‌వేర్ దుకాణంలో ఉన్న రూ. 100 చోరీ చేశారు. ఈ సంఘటన బుధవారం రాత్రి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఉన్న నేషనల్ ఫెర్టిలైజర్ షాపులో యజమాని ఫరీద్ బుధవారం సాయంత్రం పత్తి రైతులకు చెల్లించాల్సిన రూ.1.27 లక్షలను డ్రాలో ఉంచి దుకాణం మూసివేసి ఇంటికి వెళ్లాడు. అయితే, అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు షాపునకు వెనక వైపు ఉన్న తలుపుల ధ్వంసం చేసి లోపలికి చొరబడ్డారు. దుకాణంలోని క్యాష్ డ్రాను పగులగొట్టి అందులో ఉన్న నగదును అపహరించుకుపోయారు. అనంతరం అదే షాపునకు ఆనుకొని ఉన్న హార్డ్‌వేర్ షాపు తలుపులు పగుల గొట్టి లోపలికి వెళ్లారు. అక్కడ గల్లాపెట్టెలో ఉన్న రూ.100 తీసుకొని పరారయ్యారు. గురువారం ఉదయం షాపునకు వచ్చిన హార్డ్‌వేర్ షాపు నిర్వాహకుడు ప్రేమ్ చోరీ విషయాన్ని గమనించాడు. ఫర్టిలైజర్ షాపులోనూ చోరీ జరిగిందని గుర్తించి యజమాని ఫరీద్‌కు సమాచారం ఇచ్చాడు. అతను వచ్చి చూడగా రూ.1.27 లక్షలు చోరీ అయిందని తెలుసుకున్నాడు. ఈమేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నాగేష్ తెలిపారు.

చదువు విషయంలో మనోవేదన

తనువు చాలించిన ఇంటర్ విద్యార్థి

యాలాల(తాండూరు): చదువు విషయంలో మనస్తాపం చెందిన ఓ ఇంటర్ విద్యార్థి పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండల పరిధిలోని అక్కంపల్లిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్‌ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మడిగె రాములు, అమృతమ్మ దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. రాములు ఇటీవల నగరానికి వలస వెళ్లాడు. వీరి పెద్ద కొడుకు అనిల్(17) తాండూరులోని ఓ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. గురువారం సాయంత్రం అనిల్ తమ పొలంలో పురుగులమందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. గమనించిన స్థానికులు వెంటనే కుటుంబీకులకు సమాచారం ఇచ్చి అనిల్‌ను చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అనంతరం మెరుగైన వైద్యం కోసం నగరానికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతిచెందాడు. చదువు విషయంలో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని విద్యార్థి తల్లి అమృతమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈమేరకు కేసు దర్యాప్తులో ఉంది.

కేకు తెస్తానని వెళ్లి అదృశ్యం



సికిందర్(ఫైల్)



రాములు (ఫైల్)

మోమిన్‌పేట(వికారాబాద్): కేక్ తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లిన ఓ వ్యక్తి కనిపించకుండా పోయాడు. ఈ సంఘటన మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకొంది. వివరాలు.. మండల కేంద్రానికి చెందిన షేక్ సికిందర్ డ్రైవరుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అయితే, డిసెంబరు 31న రాత్రి నూతన సంవత్సర వేడుకల కోసం స్థానికంగా కేకు కొనుగోలు చేసుకొని వస్తానని ఇంట్లో భార్య శభానాబేగంతో చెప్పి వెళ్లిన అతడు తిరిగి రాలేదు. అతడి కోసం కుటుంబీకులు గాలించినా ఫలితం లేకుండా పోయింది. దీంతో భయాందోళనకు గురైన సికిందర్ భార్య గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రణయ్‌కుమార్ తెలిపారు.

మరో ఘటనలో..

మాడ్గుల(ఆమనగల్లు): ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మండల పరిధిలోని నర్సాయిపల్లిలో చోటుచేసుకుంది. ఎస్సై గిరిష్‌కుమార్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కడారి రాములు(35) ఈనెల 3న పనినిమిత్తం మాడ్గులకు వెళ్లి తిరిగి స్వగ్రామానికి చేరుకున్నాడు. అనంతరం కొద్దిసేపు ఇంటి వద్ద ఉన్న ఆయన కనిపించకుండా పోయాడు. రాములు కోసం కుటుంబ సభ్యులు గ్రామంలో, బంధువుల వద్ద గాలించినా ఆచూకీ లేకుండా పోయింది. దీంతో గురువారం రాములు సోదరుడు కరుణాకర్ మాడ్గుల పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిష్‌కుమార్ పేర్కొన్నారు.

తండ్రి మందలించాడని బలవన్మరణం

ఫ్యాన్‌కు ఉరివేసుకున్న యువకుడు



ప్రమోద్ మృతదేహం

శంకర్‌పల్లి(చేవెళ్ల): తండ్రి మందలించాడని మనస్తాపం చెందిన ఓ యువకుడు ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన మండల పరిధిలోని మోకిల గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్‌ఐ రాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పాపాగారి ప్రమోద్(24) గత సంవత్సరం క్రితం ఓ కారు కొనుగోలు చేసి దానిని నడపకుండా ఇంట్లోనే ఉంచాడు. ఈవిషయమై అతడిని తండ్రి దాసు మందలించాడు. దీంతో ప్రమోద్ తీవ్ర మనస్తాపం చెందాడు. దీనికితోడు ఆర్థిక పరిస్థితులు సైతం బాగా లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది బుధవారం రోజు సాయంత్రం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గురువారం మృతుడి తల్లి సుశీల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కస్తూర్బాలో బాల కార్మికురాలి చేరిక

బొంరాస్‌పేట(కొడంగల్): ఓ బాల కార్మికురాలిని సీఆర్‌పీ కస్తూర్బా పాఠశాలలో చేర్పించారు. వివరాలు.. మండల పరిధిలోని మెట్లకుంట పంచాయతీ అనుబంధ పూల్యానాయక్ తండాకు చెందిన ఓ బాలిక కొన్నిరోజులుగా బడి మానేసి పనిచేసుకుంటుంది. బాలిక విషయంలో సీఆర్‌పీ బావూసింగ్ ఆమె తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈమేరకు గురువారం మండల పరిధిలోని చెట్టుపల్లి తండా కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో 6వ తరగతిలో చేర్పించారు. తిరిగి బడి మానేయకుండా బాగా చదువుకోవాలని ఈ సందర్భంగా బాలికకు సూచించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ఎస్ఓ రాధిక, దీప్లానాయక్ తండా హెచ్‌ఎం నరేందర్ తదితరులు ఉన్నారు.

విదేశీ మద్యం స్వాధీనం

షాద్‌నగర్: అక్రమంగా తరలిస్తున్న వీదేశీ మద్యం బాటిళ్లను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాలు.. గురువారం అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిండెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రంగారెడ్డి జోన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను పట్టుకున్నారు. బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు శివపటేల్ అనే వ్యక్తి తరలిస్తుండగా విదేశీ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వాటి విలువ రూ. 2 లక్షలకు పైగా ఉంటుంది. ఈమేరకు శివపటేల్‌ను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. తనిఖీల్లో సీఐ జియొద్దీన్, ఎస్‌ఐ ప్రసన్నరెడ్డి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో లైన్‌మన్‌కు గాయాలు

తలకొండపల్లి(కల్వకుర్తి): విద్యుదాఘాతంతో ఓ లైన్‌మన్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన మండల కేంద్రంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది. ఏఈ రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని రాంరెడ్డి రైస్‌మిల్లు వద్ద 10/5 సిటి బిటి ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి దాని స్థానంలో కొత్త దానిని ఏర్పాటు చేసేందుకు లైన్‌మన్ శంకర్ అక్కడికి వెళ్లాడు. దానిని తొలగించే క్రమంలో ప్రమాదవశాత్తు లైన్‌మన్ శంకర్ విద్యుదాఘాతానికి గురై గాయపడ్డాడు. గమనించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం నగరంలోని యశోద ఆస్పత్రిలో చేర్పించారు. శంకర్ పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. ఆస్పత్రిలో అతడిని ట్రాన్స్‌కో ఏడీ రవీందర్‌తో పాటు, ఏఈ రమేష్, రాకేష్, ఇతర సిబ్బంది పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

ఆర్టీఏ అధికారి కారు అద్దాలు ధ్వంసం

రూ. 20 లక్షల డీడీలు, డీవీడీ ప్లేయర్ చోరీ..
మూసీ బ్రిడ్జి సమీపంలో గుర్తించిన పోలీసులు



కారును పరిశీలిస్తున్న ఎస్సై శేఖర్‌రెడ్డి

అత్తాపూర్: గుర్తుతెలియని దుండగులు ఓ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కారు అద్దాలు పగులగొట్టి అందులో రూ. 20 లక్షలు విలువ చేసే డీడీ(డిమాండ్ డ్రాఫ్ట్)లతో డీవీడీ ప్లేయర్‌ను అపహరించుకుపోయారు. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం ప్రకారం.. ఉప్పర్‌పల్లి రవాణాశాఖ కార్యాలయంలో అమర్‌నాథ్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్నారు. బుధవారం రాత్రి ఆయన తన కారులో ఉప్పర్‌పల్లి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 173 వద్ద ఉన్న ఓ కల్యాణ మండపంలో రవాణాశాఖకు చెందిన అధికారి ఉద్యోగ విరమణ ఉండడంతో వెళ్లారు. కార్యక్రమం అనంతరం ఆయన బయటకు వచ్చి చూడగా కారు అద్దాలు పగిలిపోయి కనిపించాయి. అందులో ఉన్న ఓ బ్యాగులో ఉంచిన రవాణాశాఖకు సంబంధించిన 20 లక్షల డీడీలతోపాటు డీవీడీ ప్లేయర్ చోరీ అయ్యాయి. పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా గురువారం మధ్యాహ్నం ఓ బ్యాగును అత్తాపూర్ మూసి బ్రిడ్జి వద్ద గుర్తించారు. అందులో చోరీకి గురైన డీడీలు, డీవీడీ ప్లేయర్ లభించాయని ఎస్సై శేఖర్‌రెడ్డి తెలిపారు. కాగా, తెలిసినవారే కారు అద్దాలు పగులగొట్టి దొంగిలించారా.? లేదా దొంగలా.. అనే కోణంలో పోలీసులు విచారణ జరుపుతున్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
30.2°/16.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

సాగులో సాంకేతికత జోడించాలి

- రైతులు భూసార పరీక్షల ఆధారంగా సాగుచేసేలా చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ జగన్మోహన్
- వ్యవసాయాధికారులకు శిక్షణ ప్రారంభం





కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపకులపతి ప్రవీణ్‌రావు

రాజేంద్రనగర్:

రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వారికి అందించేలా మండల వ్యవసాయ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ డాక్టర్ ఎం.జగన్మోహన్ సూచించారు. మండల వ్యవసాయ అధికారులను అగ్రానమిస్టులు (వ్యవసాయం మీద సంపూర్ణ అవగాహన కలిగిన వారిగా తీర్చిదిద్దడం)గా తయారు చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7వ బ్యాచ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఇప్పటివరకు తమ స్వానుభవంతో వ్యవసాయం చేస్తున్నారని, దానికి సాంకేతికత జోడించడం వల్ల మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా వ్యవసాయ అధికారులను అగ్రానమిస్టులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన వివరించారు. వ్యవసాయ అధికారులంతా ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని రైతులకు మేలైన సలహాలు అందించేందుకు కృషి చేయాలని చెప్పారు. వర్సిటీ ఉపకులపతి డాక్టర్ వి.ప్రవీణ్‌రావు మాట్లాడుతూ.. వివిధ పంటలలో ఉత్పాదకత పెంచడానికి కృషి చేయాలని సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో సాగవుతున్న పంటల వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఆయా రాష్ట్రాలలో మార్కెట్ పరిస్థితులను అంచనా వేస్తూ ఉండాలని అన్నారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా రైతులు పంటలు సాగు చేసేలా వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల మధ్య అనుసంధానం ఏర్పడుతుందని, దీనివల్ల ఏయే అంశాల్లో నిపుణులు ఉన్నారనే అంశాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఆరు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజిరెడ్డి, డాక్టర్ ఆనంద్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాం.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



గాలికుంటు నుంచి పశువులను కాపాడుకోవాలి



పశువులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

కడ్తాల్(కల్వకుర్తి):

పశువులు గాలికుంటు వ్యాధిబారిన పడకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని పశువైద్య సిబ్బంది సూచించారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలం చరికొండలో గాలికుంటు నివారణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్య సిబ్బంది మాట్లాడుతూ సీజనల్ వ్యాధులతో పాటు, గాలికుంటు వ్యాధిబారిన పడకుండా పశువులకు టీకాలు వేయించాలని చెప్పారు. కార్యక్రమంలో ఫర్వీనా ,రాములు, అప్సర్, బీక్యా, శ్రీశైలం, బురాన్ తదితరులు ఉన్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి

- ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు
- పశు పోషణపై అవగాహన కార్యక్రమాలు
- ఐకేపీ డీపీఎం శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం శ్రీనివాస్

మోమిన్‌పేట: గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఐకేపీ డీపీఎం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 15 నుంచి 20 మంది డ్వాక్రా సంఘాల సభ్యులతో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం, మహిళా పశుపోషణ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంఘంలో ఉన్న సభ్యులు సభ్యత్వ నమోదు కింద రూ.100లు, వాట మూలధనం రూ.500లు చెల్లించాలన్నారు. సభ్యులు సొంతంగా వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఐకేపీ నుంచి సంఘాలకు రూ.25 వేలను అందిస్తుందన్నారు. రెండో విడతలో ఇంకో రూ.25 వేలను ఇవ్వడంతో వాటిని సంఘ సభ్యుల అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతో పాటు సంఘం సభ్యులు రూ.లక్షలతో ఏదైనా ఒక యూనిట్ పెట్టుకొని ఆదాయ వనరులను పెంచుకొవచ్చని సూచించారు. పల్లే ప్రగతి కింద అధికారులు మహిళా రైతులకు అన్నివిధాల శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. తీగ జాతి కూరగాయలు పండించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో సబ్సిడీపై పందిరిని వేయించుకునేందుకు నిధులు మంజూరుచేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 164 మహిళ రైతు సంఘాలు, 44 మహిళ పశు పోషణ సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



మర్పల్లి: మండలంలోని వీర్లపల్లిలో ఒక రైతు పొలం వద్ద విద్యుత్ స్తంభం బావిలోకి ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, ఎలాంటి ప్రమాదం జరగక ముందే ఈ స్తంభాన్ని తొలిగించి, కొత్తది ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

సీపీఎస్ రద్దుకు కృషి: ఎంపీపీ



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంపీపీ తదితరులు

మోమిన్‌పేట: ఉద్యోగుల పట్ల శాపంగా మారిన సీపీఎస్ రద్దు కోసం తనవంతు కృషి చేస్తానని ఎంపీపీ నిఖితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డితో కలిసి టీయూటీఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కొన్నేళ్లుగా కొనసాగుతున్న సీపీఎస్ రద్దుకు ఉపాధ్యాయ సంఘాలు తీవ్రమైన కృషి చేస్తున్నాయన్నారు. మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, ఎంఈఓ శంకర్, ఎస్‌టీఓ గణేశ్, టీయూటీఎఫ్ మోమిన్‌పేట, బంట్వారం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య, డి.రమేశ్, సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్యానాయక్, కార్యదర్శి దేవయ్య, రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడు వై.రాజ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం ముదిరాజ్, ఉపాధ్యాయులు దశమణి, ప్రభాకర్, మేఘమాల, అశోక్, మల్లేశం, వెంకటయ్య, సుజాత, పాండు, రమేశ్, వెంకటచారీ, శంకర్, శ్రీనివాస్, ప్రభయ్య, నాగేశ్వర్, రాఘవేందర్, మొగులయ్య, కృష్ణవేణి, యశోద, లక్ష్మి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డివైడర్ ఏర్పాటు చేయాలి



అనంతగిరి: వికారాబాద్‌లోని ప్రధాన రోడ్డులో తాత్కలింకంగానైనా డివైడర్ ఏర్పాటు చేయాలి. డివైడర్ సగం దూరం ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డివైడర్ ఏర్పాటుతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ విషయంలో ఉన్నతాధికారులు తగిన చొరవ చూపి డివైడర్లు ఏర్పాటు చేయాలి.

- అంజయ్య, వికారాబాద్

పార్కులు అభివృద్ధి చేయాలి



అనంతగిరి: వికారాబాద్‌లోని పార్కులను మున్సిపల్ పాలకవర్గం అభివృద్ధి చేసే లా దృష్టి సారించాలి. పార్కులు అభివృద్ధి కాకపోవడంతో కాలనీల్లో పిల్లలు ఆడుకోలేని దుస్థితి నెల కొంది. పార్కుల్లో పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు అందించాలి. వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడంతో వాకింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

- సుజిత్ మఠంలా, వికారాబాద్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడుగురికి వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గురువారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు దత్తు, ధారూర మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట ఎస్ఐగా నగేష్



నవాబుపేట: నవాబుపేట ఎస్ఐగా నగేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రవికుమార్ కొడంగల్‌కు బదిలీపై వెళ్లారు. వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నగేష్ బదిలీపై నవాబుపేటకు వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించి, విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంత భద్రతలను కాపాడుతానన్నారు. మండల ప్రజలు తమకు సహకరించాలని కోరారు. మండలంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కుగానీ, తమకుగాని సమాచారం ఇవ్వాలన్నారు. నిత్యం వాహనాల తనిఖీ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అవగాహణ కార్యక్రమాలు చేపడుతామన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

వికారాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం హామీని పూర్తిగా మర్చిపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో కనీస వసతులకు నోచుకోవడం లేదన్నారు. వసతిగృహాల్లోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వానికి చెలనం లేదని ఆరోపించారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఏటేటా ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండేళ్లుగా ఇవ్వడంలేదన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల నిధులను ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు.ఫీజ్ రీయంబర్స్‌మెంట్‌ను నమ్ముకొని ఇంజినీరింగ్ కళాశాల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వారి చదువులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. విద్యా సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రామక్రిష్ణ, సతీష్, అనీల్, రఘు, హరీందర్, ప్రవీన్, నాగవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

108 జిల్లా అధ్యక్షుడిగా వసియోద్దీన్



నియామక పత్రాన్ని అందుకుంటున్న వసీయోద్దీన్

మోమిన్‌పేట(వికారాబాద్): 108 అంబులెన్స్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా వసీయోద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్‌గౌడ్, కోశాధికారిగా సురేష్‌రావును ఎన్నుకున్నారన్నారు. రాష్ట్రంలో నెలకొన్న 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారంకోసం కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర 108 ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, ఉపాధ్యక్షుడు నర్సింహ్మరావు, అసోసియెట్ అధ్యక్షుడు శ్రీధర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

9 నుంచి జిల్లా స్థాయి, క్రికెట్, వాలీబాల్ పోటీలు

నవాబుపేట: మండలంలోని చిట్టిగిద్దలో ఈ నెల 9 నుంచి విక్రంరెడ్డి ఫౌండేషన్ జ్ఞాపకార్థం జిల్లా స్థాయి క్రికెట్, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు మాణిక్‌రెడ్డి, దేవదాస్, విష్ణు తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు క్రికెట్ ఆడేవారి ఎంట్రీ ఫీజు రూ.250, వాలీబాల్ ఆడే క్రీడాకారులు రూ.125 చెల్లి వారి పేర్లు నమోదు చేసు కోవాలన్నారు. ఈ నెల 9, 10, 11 తేదీల్లో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజనం కూడా ఉంటుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు 9849723589, 95733707467 నంబర్లలో సంప్రదించాలన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు

వికారాబాద్ అర్బన్:

స్వామినాథన్ కమిషన్ సూచించన ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీ.జగ్గారెడ్డి తెలిపారు. వికారాబాద్‌లోని సీఐటీయూ కార్యాలయంలో జిల్లా రైతు సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ తెలిపిన విధంగా పంటకు అయ్యే ఖర్చును లెక్కలోకి తీసుకుని దానిపై 50శాతం కలిపిగిట్టుబాటు ధర కల్పిస్తే రైతుల ఆత్మహత్యలు తగ్గుతాయన్నారు. గిట్టుబాటు ధరపై పార్లమెంట్‌లో ప్రైవేటు బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అనేక మండలాల్లో పండ్ల తోటలు ఉన్నాయని, పండ్ల రైతులను ఆదుకునేందుకు పండ్ల మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరారు. పత్తి ఉత్పత్తి తగ్గడానికి బీటీ-2, బీటీ-3 విత్తనాలే కారణమన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా బీటీ-3 విత్తనాల కంపెనీ రైతులను మభ్యపెట్టి 15 లక్షల ఎకరాల్లో సాగుచేసినట్లు తెలిపారు. నాసిరకం విత్తనాలు సరఫరా చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విత్తన కంపెనీలపై అజమాయిసి లేకనే ఇలాంటి మోసం జరుగుతోందన్నారు. అనంతరం జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఉదన్‌రావు భాస్కరయ్య, ఉపాధ్యక్షుడిగా అంజయ్య, లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా గుండుమల్ల నర్సింలు, సహ కార్యదర్శులుగా మన్సూర్, బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులుగా నర్సింలు, రవి, రాములు తదితరులను ఎన్నుకున్నారు.

ప్రారంభానికి నోచుకోవా?



మోమిన్‌కలాన్ సమీపంలో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్



పొలంలో పడేసిన ఇతర సామగ్రి

- నిరుపయోగంగా విద్యుత్ సబ్‌స్టేషన్లు
- ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగని పనులు
- నిర్లక్ష్యంగా కాంట్రాక్టర్లు.. పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులకు గురవుతున్న రైతులు

ధారూరు(వికారాబాద్):

కోట్లాది రూపాయలతో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేసన్లు సకాలంలో పూర్తికాక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనికి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనమే కారణమని వారు ఆరోపిస్తున్నారు. జిల్లాలోని మున్నూరు సోమారం, మోమిన్‌కలాన్ గ్రామాల్లో చివరి దశకు చేరిన పనులతో అంతరాయం లేకుండా నిరవధిక సరఫరా జరుగుతోందని ఆయా గ్రామాల రైతులు ఆశించారు. రెండు విద్యుత్ సబ్ స్టేషన్లల్లో వివిధ దశల్లో పనులు పూర్తి కాకుండా ఆగిపోవడంతో వారు నిరాశకు గురవుతున్నారు. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. మండలంలోని మున్నూరు సోమారం, మోమిన్‌కలాన్ గ్రామాల సమీపంలో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లను రూ.2.50 కోట్లతో రెండేళ్ల కిందట నిర్మాణ పనులు చేపట్టారు. ఇందులో మోమిన్‌కలాన్ సబ్ స్టేషన్ పనులు గత సంవత్సరమే మూలనపడ్డాయి. ప్రస్తుతం ఇక్కడ పిచ్చి మొక్కలు మొలిచాయి. ఎక్కడ సామగ్రి అక్కడే వదిలేశారు. కాంట్రాక్టు దక్కించుకున్న కాంట్రాక్టర్ అనుభవంలేని వారితో పనులు చేయించడమే ఇందుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. సబ్‌స్టేషన్ పనులు స్తంభించడంతో ఇతర పనులు కూడా ఆగిపోయాయి.

విద్యుత్ లైన్లు అస్తవ్యస్తం

మున్నూరుసోమారం విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి దాని పరిధిలోని గ్రామాలకు, ధారూరు వరకు మెయిన్‌లైన్ అస్తవ్యస్తంగా వేయడంతో రైతులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. 12 ఫీట్ల రోడ్డు పక్కన కనీసం 15 ఫీట్లు అయినా దూరం ఉండేలా చూసి గుంతలు తవ్వాలి. కొత్తగా వేస్తున్న రోడ్డులో గుంతలు తవ్వి స్తంభాలు పాతి విద్యుత్ తీగలు లాగుతున్నారు. నిర్ణీత లోతు తవ్వకుండా పైపైనే తవ్వుతున్నారు. దీంతో వర్షాకాలంలో అవి కూలి పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే సమీప పొలాల రైతులు ఆక్షేపణ చేయడమే కారణమని కుంటిసాకులు చెప్పి దాటవేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇష్టానుసారంగా లైన్లు వేయడం వల్ల విద్యుత్ సిబ్బంది సైతం విస్మయానికి గురవుతున్నారు. వర్షాలు పడకున్నా స్తంభాలు కూలిపోతాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. తూతూ మంత్రంగా వేసిన విద్యుత్ లైన్ల వల్ల ప్రమాదాలు జరుగుతాయని చెబుతున్నారు.

ఇష్టారీతిగా పడేసిన సామగ్రి

మోమిన్‌కలాన్ సమీపంలో నిర్మిస్తున్న విద్యుత్ సబ్‌స్టేషన్ పనులు ఏడాది కిందటే ఆగిపోయినా విద్యుత్ అధికారులు పట్టించుకోవడంలేదు. సబ్‌స్టేషన్ పనులను అర్ధంతరంగా వదిలివెళ్లిన కాంట్రాక్టర్‌పై ఇంతవరకు ఏ అధికారి కూడా చర్య తీసుకోలేదు. పనులను తిరిగి ప్రారంభించేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. అసంపూర్తిగా పనులు వదిలేసి వెళ్లిన కాంట్రాక్టర్ సామాగ్రిని ఎక్కడ పడితే అక్కడే వదిలివేసి వెళ్లారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తి పనులు వెంటనే పూర్తి చేయించాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో లోఓల్టేజీ సమస్యలు

మున్నూరుసోమారం, మోమిన్‌కలాన్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో నిత్యం ఓల్టేజీ సమస్య నెలకొంటుందని రైతులు వాపోవుతున్నారు. లోఓల్టేజీ సమస్యకారణంగా వ్యవసాయ బావుల వద్ద మోటార్లు కాలిపోతున్నాయని వారు ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

ఉద్యోగాల్లేక ఆత్మహత్యలు

- రాష్ట్రంలో నియంత పాలన
- టీఆర్‌ఎస్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు

కుల్కచర్ల(పరిగి): రాష్ట్రంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుంటున్నారని, దీనికేనా రాత్రింబవళ్లు కష్టపడి తెలంగాణ తీసుకొచ్చిందా అని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని వివేకానంద చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గురువారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాల న కొనసాగుతోందని, కేసీఆర్ పాలన నైజాం పాలనను తలపిస్తుందని అన్నారు. మూడున్నరేళ్ల గా నిరుద్యోగుల జీవితాలో సీ ఎం ఆడుకుంటున్నారని, నిరుద్యోగులు నిరుత్సాహంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా రని మండిపడ్డారు. తెలంగాణ రాకముందు మాట్లాడిన గార డి మాటాలు ఇప్పడూ మాట్లా డి ప్రజలను మభ్యపెడ్డుతున్నారని అన్నారు. ఇప్పుడు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. టీఆర్‌ఎస్‌కు దీటుగా నిలబడే శక్తి దమ్ము ఉన్న పార్టీ బీజేపీనే అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఉద్యోగాల కోసం నోటిపికేషన్ ఇచ్చినట్లే ఇచ్చి తిరిగి కోర్టు ద్వారా అడ్డుకట్ట వేయిస్తూ, దాన్ని ప్రతిపక్షాల కుట్ర అని చెప్పడం మన ముఖ్యమంత్రికే చెల్లిందని వాపోయారు. ప్రత్యేక తెలంగాణ వస్తే మన ఉద్యోగాలు మనకు వస్తాయని నిరుద్యోగులు ఎంతో ఆశపడ్డారని, వారి ఆశలు ఆడియాశలు అయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్, మండల అధ్యక్షుడు సురేందర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మహిపాల్, నాయకులు కాటంపల్లి అంజిలయ్య, చంద్రలింగం, కేశవులు తదితరులు పాల్గొన్నారు.




దీక్షలో మాట్లాడుతున్న ప్రహ్లాదరావు

నిరాశే మిగిలింది



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

తాండూరు: తాండూరు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల సమావేశం గురువారం జరిగింది. మంత్రి మహేందర్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిననీ సమావేశంలో పాత హమీలతోనే మమ అనిపించారు. నూతన సంవత్సరం సం దర్భంగా మున్సిపల్ అభివృద్ధి కోసం నిధుల వరద పారుతుందని ఆశించిన కౌన్సిల్ సభ్యులకు నిరాశే మిగిలింది. మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని చైర్ పర్సన్ సునీ త సంపత్ అధ్యక్షతన నిర్వహించారు. వాహనాల కోసం వాడకంలో రూ.2.50 లక్షలు వెచ్చించడమేమిటని కౌన్సిల్ సభ్యులు ప్రశ్నించారు. గణాంకాలలో తప్పులు దొర్లడంతో ఎక్కువ చూపిస్తోందని అకౌంటెంట్ ఉష సర్దిచెప్పారు. వార్డు నంబర్ 30లోని వాల్మికీ నగర్‌లో అంగన్‌వాడీ కేంద్రం లేక చిన్నారులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వార్డులో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పా టు చేయాలని కౌన్సిల్ సభ్యురా లు పరిమళ కోరారు. దీంతో మంత్రి స్పందించి అంగన్‌వాడీకేంద్రాన్ని ఏర్పాటు చేస్తానన్నారు. తాం డూరు మున్సిపల్‌లో అక్రమంగా భవన నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని పలువురు కౌన్సిలర్లు మంత్రి దృష్టికి తెచ్చారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న స్థలాల్లో సైతం అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. శానిటేషన్ టెండర్ల ప్రక్రియ ముగిసినా ఇప్పటివరకు కాంట్రాక్టర్లను నియమించకపోవడం పట్ల పలువురు సభ్యులు మండిపడ్డారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య పనులు సరిగా చేయడంలేదంటూ కౌన్సిలర్ సుమిత్‌గౌడ్ అన్నారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. రోడ్లపై కూరగాయలు అమ్మేవారిని రైతుబజార్‌కు తరలింపులో జాప్యం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ భోగేశ్వర్, వైస్ చైర్మన్ ఆసిఫ్, కౌన్సిలర్లు పట్లోళ్ల నర్సిం లు, నీరజా బాల్‌రెడ్డి, విజయలక్ష్మి, అరవింద్, జుబేర్‌లాల పాల్గొన్నారు.





అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు.

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

వికారాబాద్ | శుక్రవారం | జనవరి | 5 | 2018 సాక్షి

శివ శివ శంకర భక్తవ శంకర..శంభో హర హర.. నమో నమో.. అంటూ 41 రోజులు శివనామస్మరణే వారికి మాట.. పాట.. తిండి. ఆ విధంగా శివరాధనలో నిమగ్నం కావడం శివదీక్ష పరులకు సాధ్యం. ఆ విధంగా నిరంతరం ఆ బోళా శంకరుడి సేవలో మునిగితేలుతారు. నమః శివాయతో నిద్ర లేస్తారు.. నమఃశివాయ అంటూ నిద్రపోతారు. శివరాత్రికి 41 రోజుల ముందు ఈ దీక్షను తీసుకుంటారు. ఈ సంవత్సరం జనవరి 4వ తేదీన శివదీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా శివదీక్షలపై కథనం.

శివ శివ శంకర

- నిత్యం శివనామస్మరణ
- ప్రారంభమైన శివదీక్షలు
- మానసిక ప్రశాంతత కోసం భక్తిమార్గం
- శివ అనే రెండక్షరాల జపంతో వందల కిలోమీటర్ల పాదయాత్ర
- శివరాత్రితో ముగిసే దీక్షలు


వీరేశలింగం, పూజారి

కొడంగల్ రూరల్:

భక్తిశ్రద్ధలతో శివదీక్షను స్వీకరించి నియమనిష్టలతో పరమేశ్వరుడిని పరవశం చెందేలా దీక్షధారులు పాల్గొంటున్నారు. ఈ దీక్ష చేపడితే విచారం జయించడం, సన్మార్గంలో నడించేందుకు బాటగా ఈ దీక్ష ఎంతో ఉపయోగపడుతుంది. ఆధారభూతమైన వాడు శివుడని, ఆది గురువని పురాణాలు చెబుతున్నవి. శివదీక్షను స్వీకరించి భక్తిమార్గంలో సాగితే సుఖఃసంతోషాలు పొందుతామనే విశ్వాసం. శివుడియందు భక్తితో ఉపవాసం చేసి అర్చించే భక్తులకు ఎలాంటి బాధలు ఉండవని చెబుతారు. ఈ దీక్షతో కోటి జన్మలలో చేసుకున్న పుణ్యఫలం లభిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శివలింగానికి అభిషేకాదులు చేసి ఏకాగ్రతతో శివుడిని ధ్యానిస్తే జన్మ సార్థకమని పురాణాల హితోక్తి. శివ అను రెండు అక్షరాలలో ఆది దంపతులు పార్వతి, పరమేశ్వరులు ఇద్దరు ఉన్నారని, శివ శబ్దం మంగళాన్ని కలిగించే శివుడు, బ్రహ్మ, విష్ణులచే పూజితుడని పురాణాలు చెబుతున్నాయి. శివుడు లింగస్వ రూా పుడు. శివలింగ స్వరూపాన్ని మాత, పితా స్వరూ పులైన పార్వతి పరమేశ్వరులుగా భావిస్తారు. ఈ చరాచర జగత్తులోని పంచభూతములు శివుడి ఆధీనములో ఉన్నవి. లింగరూపడైన శివుడు అభిషేక ప్రియుడు, నీరు, విభూతి, గంధం, మారెడు దళములతో తృప్తి చెందే బోళా శంకరుడు. మార్కండేయుడు, భక్త కన్నప్ప శివుడి ఆరాధించి తరించారు. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి మనసుకు ప్రశాంతత చేకూర్చుకోవాలంటే శివారాధన మంచి మార్గమని చెబుతారు. మండల దీక్ష జనవరి 4వ తేదీ గురువారం, అర్థ మండల దీక్ష జనవరి 24వ తేదీ బుధవారం దీక్షా ధారణకు అను కూలం అని పురోహితులు చెబుతున్నారు. ఆయా దీక్షలకు ముందు రోజులలో దీక్షను తీసుకున్నా మండల, అర్థ మండల దీక్షలుగా గుర్తించాలని చెబుతున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన శివరాత్రి తర్వాత దీక్షలను విరమిస్తారని కుల్కచర్లకు చెం దిన పురోహితులు వీరేశలింగం తెలిపారు.



శ్రీశైలం ఆలయం


కొడంగల్‌లోని మహాదేవుడి ఆలయంలో ధ్యానం చేస్తున్న శివస్వాములు

నియమనిష్టలు

- శివదీక్షను స్వీకరన అనంతరం సక్రమంగా ఎల్లప్పుడూ శివ భావన కలిగి ఉండాలి. నిరాండబరులై చందన వర్ణం కలిగిన వస్త్రాలు ధరించాలలి.
- సూర్యోదయం కంటే ముందు, సాయంత్రం సమయంలో సూర్యాస్తమయం అనంతరం, మధ్యాహ్న సమయాల్లో స్నానాలు చేసి పూజలు చేయాలి.
- కామక్రోధాలను, వినోద కార్యక్రమాలను వదిలి పెట్టాలి.
- వీలైనంత మౌనముద్ర పాటించాలి.
- అష్టోత్తర శతనామ, బిల్వాష్టకం, లింగాష్టకం, శరణు ఘోష, ప్రణవ పంచాక్షరి మంత్రం, ఓంనమఃశివాయః మంత్రంను ప్రతీ పూజకు 108 పర్యాయాలు జపించాలి.
- ఒక్కపూట భోజనం, నేలపై నిద్రపోవడం చేయాలి.
- రుద్రాక్షమాల, విభూతి, గంధం, కుంకుమ ధరించాలి.
- ప్రతి ఒక్కరిని 'శివ' అంటూ సంబోధించాలి.

శివదీక్షలో 21 రోజులు మధ్యమమైనదిగా 41 రోజులు ఉత్తమమైనదిగా భావిస్తారు.

పరధ్యానంతో పాదయాత్ర



శ్రీశైలం పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా వెళ్లడం ఆనందంగా ఉంటుంది. భక్తితో నడవడం వలన ఎలాంటి ఇబ్బంది, బాధ కలగదు. ఇప్పటివరకు మూడు పర్యాయాలుగా శివమాల ధరించా. రెండు పర్యాయాలు శ్రీశైలం నడిచివెళ్లాను. ఈ పర్యాయం పాదయాత్రగా వెళ్లాలని అనుకుంటున్నా.

– రవిస్వామి, బుల్కాపూర్

దీక్షతో మానసిక ప్రశాంతత



శివదీక్షధారణతో మనసు ప్రశాంతంగా ఉంటుంది. ప్రతీరోజూ మూడు పర్యాయాలు ధ్యానంతోపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేస్తాం. 5 పర్యాయాలుగా మాలను ధరించా. గతేడాది పాదయాత్రగా శ్రీశైలం నడిచి వెళ్లాను.ప్రస్తుతం గ్రామంలోని శివస్వాములమంతా కలిసి పాదయాత్రగా వెళ్లాలనుకుంటున్నాం.

– భీమప్పస్వామి, బుల్కాపూర్

గ్రామమంతా పండుగ వాతావరణం



మా బుల్కాపూర్ గ్రామంలో 15 మంది దాకా శివదీక్షలను తీసుకున్నాం. ప్రతీరోజూ ఒక్కొక్కరి ఇంట్లో పూజా కార్యక్రమాలు, భిక్షను ఏర్పాటు చేశాం. దీక్షా సమయంలో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది. ప్రతిఒక్కరూ భక్తిభావంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

– మల్లికార్జున్, బుల్కాపూర్

దీక్షధారణ

మండల పరిధిలోని వివిధ గ్రామాల శివభక్తులు గురువారం పాంబండ దేవాలయంలో పెద్ద మొత్తంలో శివ మాల వేసుకుని శివ దీక్ష తీసుకున్నారు. దేవాలయ పూజారి పాండు 300 మంది భక్తులుకు శివమాల వేశారు. వీరు 41 రోజుల పాటు దీక్ష చేయనున్నారు. వీరిలో కొందరు పాంబండ మరికొందరు అయ్యప్ప కొండపైన ఉన్న శివాలయంలో దీక్షలు చేయనున్నట్లు తెలిపారు.

– కుల్కచర్ల (పరిగి)


పాంబండపైన శివమాల ధరించిన స్వాములు

పాంబండ ఆలయంలో పూజలు

శివనామ స్మరణతోనే మనిషికి ముక్తి మార్గం లభిస్తుందని కర్ణాటక రాష్ట్రం కట్టమని హీరెమత్ హల్‌కట్టి పీఠాధిపతి వీరతపస్వీ మునీంద్ర శివాచార్య స్వామి తెలిపారు. గురువారం బషీరాబాద్ మండలంలోని నవాంధ్రి కాగ్నానది ఒడ్డున సంగమేశ్వర ఆలయంలో శివమాలధారణ చేశారు. బషీరాబాద్ సర్పంచ్ జయమ్మ, నర్సిములు దంపతుల శివుడికి పూజల అనంతరం శివ దీక్షాధారులకు భిక్ష అందించారు.

– బషీరాబాద్ (తాండూరు)


చిన్నారికి మాలధారణ చేస్తున్న మునీంద్రశివాచార్య స్వామి

జనరల్ పిట్ పేరుతో సాధారణ వ్యర్థాల గుంత





పదునైన వ్యర్థాల షార్ప్ పిట్

బయో వేస్టు కోసం ఏర్పాటు చేసిన పిట్



మార్పునకు నాంది

ఆస్పత్రికి వచ్చే వారికి ఆహ్లాదకర వాతావరణం.. మొక్కలతో ఆహ్లాదంగా కనిపించే ఆస్పత్రి భవనం.. ప్రమాదకరమైన వైద్య వ్యర్థ పదార్థాలకు ప్రత్యేక డంప్‌యార్డు.. తదితర వాటితో చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రత్యేకతలు చాటుకుంటోంది. ఆస్పత్రి ఆవరణ చెట్లతో పచ్చదనం నిండుకొని రోగులకు ఆహ్లాదకర వాతావరణం అందిస్తోంది. ఆస్పత్రికి వచ్చిన వారికి ఇలాంటి వాతావరణంతో తొందరగా వ్యాధులు నయమవుతున్నాయి.


పీహెచ్‌సీ ఆవరణలో చెట్లు

ఆదర్శంగా చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- నందనవనంలా మొక్కల పెంపకం
- రోగులకు ఆహ్లాదం పంచే వాతావరణం
- సేవల్లో వైద్యులు, సిబ్బంది పనితీరు మెరుగు
- ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న ఆస్పత్రి సిబ్బంది
- వేస్టేజి నివారణకు వినూత్న ప్రయోగాలు
- వైద్య వ్యర్థాల పారవేతకు ప్రత్యేక ఏర్పాట్లు

పరిగి:

పరిగి మండలంలోని పీహెచ్‌సీ (ప్రాథమిక ఆరోగ్య కేంద్రం)లో వైద్య సిబ్బంది, వైద్యాధికారులు మార్పునకు నాంది పలుకుతున్నారు. సమయానికి సిబ్బంది ఉండరు.. ఆస్పత్రి వాతావరణం బాగుండదని తరచూ విమర్శల నుంచి బాగా చేస్తారు అనేంత చిట్యాల్ పీహెచ్‌సీ పనితీరు మారింది. ఓ పక్క వైద్య సేవలు మెరుగు పరడంతోపాటు పరిసరాల అభివృద్ధిపై దృష్టి సారించారు. దీంతో ఆస్పత్రి చరిత్రలోనే మొదటిసారిగా ఇటీవల కాన్పులు చేయడం కూడా ప్రారంభించారు. వైద్యులు, సిబ్బంది స్థానికులకు నమ్మకం కలిగించేలా కాన్పులు చేసి వారికి కేసీఆర్ కిట్లు కూడా పంపిణీ చేశారు.

నందనవనంలా..

గతంలో ఆస్పత్రి వాతావరణం ఎప్పుడు కంపుకొడుతూ అటు పక్క రోగులు కూడా వెళ్లకుండా కళావిహీనంగా ఉండేది. అయితే రెండేళ్లల్లో ఆస్పత్రి పరిసరాలు, నిర్వహణలో పూర్తి మార్పులు వచ్చాయి.. వస్తున్నాయి. ఆస్పత్రి ఆవరణ మొత్తం టేకు చెట్లు పెంచారు. ఇదే సమయంలో గత కలెక్టర్ దివ్య చొరవతో పీహెచ్‌సీ చుట్టూ ప్రహరి గోడ కూడా నిరిర్మంచడం, అందమైన రంగులు వేయడం, గేటు ఏర్పాటు, ఊడిపోయిన కిటికీల స్థానంలో కొత్తవి బిగించడం.. తదితర పనులు ఆస్పత్రిలో చేపట్టారు. దీంతో ఏపుగా పెరిగిన చెట్లు ప్రస్తుతం ఆస్పత్రి ఆవరణను నందనవనంలా మార్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే పీహెచ్‌సీ మొత్తం న్యూలుక్ సంతరించుకుంది.


చిట్యాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రత్యేక ఏర్పాట్లు

గతంలో ఆస్పత్రిలో పేరుకుపోయే చెత్తాచెదారం, వైద్య వ్యర్థ పదార్థాలు (మెడి వేస్టేజి) ఎక్కడబడితే అక్కడ పడేసేవారు. కానీ ఇప్పుడు ఒక్కో వేస్టేజి వస్తువులు వేసేందుకు ఒక్కో రకమైన ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా ఆస్పత్రిలో పోగయ్యే బయో వేస్ట్ కోసం బయోవేస్ట్ పిట్ పేరుతో ఓ ప్రత్యేకమైన గుంత, ఎక్కువ షార్పు (పదును ఉండే) వస్తువులు వేసేందుకు షార్ప్ పిట్ పేరుతో మరో గుంత, జనరల్ వేస్ట్‌పిట్ పేరుతో ఇతర సాధారణ వేస్టేజి వేసేందుకు మరో గుంతలు తవ్వి వ్యర్థాలు అందులో వేస్తున్నారు. దీంతో ఆస్పత్రి ఆవరణ చూడముచ్చటగా కనిపిస్తోంది. పార్కింగ్ కోసం, పాదరక్షలు వదిలేందుకు, టూ వీలర్ పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వినూత్న తరహాలో ఏర్పాట్లు చేసి పీహెచ్‌సీకి కొత్త లుక్ తీసుకువచ్చారు. ఈ పిట్స్‌ని నిరంతరం వినియోగిస్తుండడంతో ఆస్పత్రిలో మార్పునకునాంది పలికింది. ఈ ఆస్పత్రి ఇతర ఆస్పత్రులకు ఆదర్శంగా నిలుస్తూ అధికారుల ప్రసంశలు అందుకుంటోంది.


శబరిమలకు తరలుతున్న అయ్యప్పస్వాములు


స్వాములకు పాద సేవ చేసుకుంటున్న భక్తులు

భక్తి పారవశ్యంతో పాదయాత్ర

కొడంగల్ రూరల్ : నియమ నిష్టలతో 41 రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో దీక్షను తీసుకున్న అయ్యప్పస్వాములు గురువారం శబరిమలకు తరలివెళ్లారు. మండల కేంద్రంలోని మహాదేవుడి మందిరంలో పరమేశ్వరుడికి పంచామృతాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయం మండపంలో అయ్యప్పస్వామివారికి పంచామృతాభిషేకంతో పాటు స్వామివారికి ప్రత్యేకపూజలు కొనసాగాయి. గురుస్వామి ఉమాపతిగౌడ్, పాండురంగం స్వామి ఇరుముడి కట్టారు. అనంతరం పృథ్వీరాజ్ భిక్ష ఏర్పాటుచేశారు. శబరిమలకు వెళ్లిన వారిలో స్వాములు నరేందర్, అనంత ప్రసాద్, నరేశ్, కానుకుర్తి రమేశ్, బొంగుల రత్నం, నర్సిరెడ్డి ఉన్నారు.


స్వాములకు ఇరుముడి కడుతున్న గురుస్వాములు

క్వాయిష్.. జోష్





ప్రసిద్ధ ఫ్యాషన్ ఉత్పత్తుల ప్రదర్శన క్వాయిష్‌ను బంజారాహిల్స్‌లోని తాజ్‌కృష్ణా హోటల్‌లో మిస్ ఆంధ్రప్రదేశ్ సృష్టి వ్యాకరణం గురువారం ప్రారంభించారు. డిజైనర్ దుస్తులు, యాక్ససరీస్, అలంకరణ వస్తువులు కొలువు దీరిన ఈ ప్రదర్శన మూడు రోజులు కొనసాగుతుందని నిర్వాహకులు అర్చనా దాల్మియా, నమితా కనోడియా, వనితా కనోడియా, సవితా బన్సాల్, రీతూ దాల్మియా తెలిపారు.

- సాక్షి, సిటీబ్యూరో

ఎక్సైజ్ సిబ్బందికి అవార్డులు



అవార్డు అందుకుంటున్న పరిగి ఎస్ఐ



కానిస్టేబుల్‌కు..

అనంతగిరి: ఎక్సైజ్ శాఖ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సిబ్బందికి ఆ శాఖ డైరెక్టర్ అకున్ సబర్వాల్ ఉత్తమ అవార్డులు ఇచ్చారు. పరిగిలో విధులు నిర్వహించే సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎండీ.షాకీర్ అహ్మద్, తాండూర్‌లో విధులు నిర్వహించే కిషన్‌లు అవార్డులు అందుకున్నారు. ఈ విషయం పట్ల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వరప్రసాద్ అభినందనలు తెలిపారు.

జాతీయ స్థాయిలో సత్తాచాటిన మనోజ్ఞ



సత్తాచాటిన మనోజ్ఞ

అనంతగిరి: వికారాబాద్ పట్టణానికి చెందిన మనోజ్ఞ ఇటీవల ఢిల్లీలో జరిగిన సాంస్కృతిక కళా వికాస్ కేంద్రం స్మృతి సంకలన్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఆయా రాష్ట్రాల నుంచి ఎంపికయిన విద్యార్థులు పోటీల్లో తలపడ్డారు. కాగా జూనియర్ కేటగిరిలో జానపద నృత్య విభాగంలో తృతీయ స్థానం సంపాదించింది. మనోజ్ఞ రాణించడం పట్ల బాలకేంద్రం శిక్షకురాలు అనురాధ, మాస్టర్ అశోక్‌లు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

6న క్రైస్తవ వివాహ పరిచయ వేదిక

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: ఈనెల 6న ఇండియా క్రిస్టియన్ మాట్రిమోని ఆధ్వర్యంలో క్రైస్తవ యువతీ యువకులకు వివాహ పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్టు సంస్థ సీఈఓ అబ్రహం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద యం 9 గంటల నుంచి సికింద్రాబాద్‌లోని క్లాక్ టవర్ దగ్గర గల వైఎంసీఏ ఎగ్జిబిషన్ హాల్‌లో పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 88850 73555, 88854 79555, 88854 28555.

వివక్షను తరిమేద్దాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరావు



హాజరైన మహిళలు

- మహిళలు, బాలికలపై వేధింపులను అరికడదాం
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ వెంకటరత్నం
- మహిళా చట్టాలపై అవగాహన సదస్సు ప్రారంభం

అనంతగిరి:

మహిళలపై జరుగుతున్న శారీరక, మానసిక, లైంగిక హింసలను అరికట్టేందుకు ఎన్నో చట్టాలు వచ్చాయని, వీటిని సరిగ్గా అమలు చేస్తే భద్రతకు భరోసా ఉంటుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ త్రిపురాన వెంకటరత్నం అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో మహిళా చట్టాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును గురువారం ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నుంచి ఈ రోజు వరకు మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు వచ్చాయన్నారు. 2013లో నిర్భయ చట్టం, ప్రస్తుతం ముమ్మార్ తలాక్‌చట్టం కూడా రూపొందించబోతున్నారని తెలిపారు. ఎన్ని చట్టాలు వచ్చినా మహిళల్లో చైతన్యం, అవగాహన లేకపోవడంతో వీటిని వినియోగించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వరకట్నం నిషేధ చట్టం, ఆస్తిలో సమాన హక్కుచట్టం సరిగ్గా అమలు కావడం లేదని తెలిపారు. సాంఘిక, ఆర్థిక, రాజకీయాల్లో సాధికారిత సాధించాలని పిలుపునిచ్చారు. వచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అప్పుడే మహిళలు ఉన్నత స్థితికి చేరుకుంటారని సూచించారు. మహిళల సంరక్షణ కోసం ప్రస్తుతం దేశంలో ఉన్న చట్టాలను పక్కాగా అమలు చేస్తే సరిపోతుందని, ఇందుకు కొత్త చట్టాలు అవసరం లేదని అభిప్రాయపడ్డారు. తల్లిగర్భంలో పడ్డ రోజునుంచి కాటికి చేరే వరకూ మహిళలు వివక్షకు గురవుతున్నారని తెలిపారు. వెనకబడిన ప్రాంతాల్లో ఇప్పటికీ బాల్యవివాహాలు, శిశు విక్రయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. పెళ్లిళ్లు చేసుకున్న వారు విధిగా రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని సూచించారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఇప్పటికీ సరిగ్గా అమలు కావడం లేదని, స్థానిక సంస్థల్లో 50శాతం మహిళలకు అవకాశాలు వచ్చినా అమలులో కార్యరూపం దాల్చడం లేదన్నారు. ఎమ్మెల్యే సంజీవరావు మాట్లాడుతూ.. అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చదివించాలన్నారు. అపుడే అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఇన్‌చార్జ్ జేసీ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై అవగాహన లేక దాడులకు గురవుతూ మౌనంగా భరిస్తున్నారని తెలిపారు. రెండు రోజుల పాటు కొనసాగే అవగాహన సదస్సులో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఎస్పీ అన్నపూర్ణ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళలు, చిన్న పిల్లలపై లైంగిక దాడులు, వేధింపులకు సంబంధించి 450 కేసులు గుర్తించి తగిన చర్యలు చేపట్టామని తెలిపారు. బాధితులకు నష్టపరిహారం అందనుందని వెల్లడించారు. జిల్లాలో మహిళల మహిళల భద్రత కోసం భరోసా అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించామని చెప్పారు. దీనికి రాష్ట్ర రవాణామంత్రి మహేందర్‌రెడ్డి, పూర్వపు జిల్లా కలెక్టర్ 35 లక్షల రూపాయలు కేటాయించారన్నారు. గృహహింస, అత్యాచారాలు, వరకట్న వేధింపులు తదితర అంశాలపై చిత్ర ప్రదర్శన ద్వారా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళ, శిశుసంక్షేమ శాఖ ఉమ్మడి జిల్లా ఆర్గనైజర్ వీరమణి, డీడబ్ల్యూఓ జ్యోత్స్న, హైకోర్టు అడ్వకేట్ విజేత, డీఎస్పీ శిరీష, ఎంపీపీ భాగ్యలక్ష్మీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంచంద్రారెడ్డి, జెడ్పీటీసీ ముత్తాహర్ షరీఫ్, జిల్లా మహిళ సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరా, తహసీల్దార్ చిన్న అప్పలనాయుడ, ఎంపీడీఓ సత్తయ్య, మహిళలు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీపీఓల సేవలు



మాట్లాడుతున్న ఎస్పీ అన్నపూర్ణ



పాల్గొన్న విద్యార్థులు

- ఆసక్తి ఉన్న యువతీయువకులు ముందుకురావాలి
- ఎస్పీ అన్నపూర్ణ
- ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై డిగ్రీ విద్యార్థులతో సమావేశం

అనంతగిరి(వికారాబాద్): ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా వలంటీర్లుగా సేవలు అందించేందుకు 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ముందుకు రావాలని ఎస్పీ అన్నపూర్ణ కోరారు. ఈమేరకు గురువారం పట్టణంలోని గౌలికార్ ఫంక్షన్ హాల్లో డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఫ్రెండ్లీ పోలీసింగ్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సీపీఓ(కమ్యూనిటీ పోలీస్ ఆఫీసర్స్) సహకారంతో నేరాలను అదుపు చేస్తామన్నారు. డీజీపీ ఆదేశాల మేరకు ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఇందులో వలంటీర్లుగా చేరవచ్చన్నారు. పోలీస్ సిబ్బంది నిర్వహించే విధుల్లో వీరిని చేదోడు వాదోడుగా వినియోగించుకుంటామని చెప్పారు. ప్రధానంగా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్, ఐటీ సెల్, షీటీం, బాల్యవివాహాల నిర్మూలన, రైతు ఆత్మహత్యల నివారణ, క్రైం, నైట్ బీట్, డేబీట్, బ్లూఫోర్స్, 100 డయల్, యోగా, కమ్యూనిటీ పోలీసింగ్ తదితర విభాగాల్లో వీరి సేవలు తీసుకుంటామని చెప్పారు. ఆసక్తి కలిగిన వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి, స్పెషల్ డ్రెస్ కోడ్‌తో వారానికి లేదా నెలకు ఒకటి లేదా రెండు రోజులు పోలీస్ విధుల్లో వీరి సహకారం పొందుతామని వివరించారు. ఏఎస్పీ నర్సింహులు మాట్లాడుతూ.. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంతో ప్రజలకు మరింత దగ్గరయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ శిరీష, ఆయా కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ పద్ధతులు అవలంబించాలి

రాజేంద్రనగర్ రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి రవినాథ్

ధారూరు(వికారాబాద్): పొలాల్లో నీటి సంరక్షణకు రైతులు తగు చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి రవినాథ్ తెలిపారు. మండలంలోని మైలారంలో ప్రధానమంత్రి సంచాయ్ యోజన, ఆత్మ పథకం ద్వారా నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ముగింపులో ఆయన మాట్లాడారు. పంటల సాగులో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండించే పద్ధతులను అవలంభించాలన్నారు. పొలాల్లో బిందు, తుంపర సేద్యంతో పంటలు సాగు చేసేందుకు రైతులు దృష్టి సారించాలని సూచించారు. రానున్న కాలంలో నీరు లభ్యత క్లిష్టంగా మారే అవకాశమున్నందున పొలాల్లో భూగర్భజలాలను పెంచుకునేందుకు మార్గాలను అనుసరించాలన్నారు. క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా అధికారులు, రైతులతో కలిసి తరిగోపులలోని రామకృష్ణ, జంగారెడ్డిల పొలాలను సందర్శించి వారు నిర్మించుకున్న ఫాంపాండ్‌ను పరిశీలించారు. నిల్వ ఉన్న నీటితో పత్తి పొలాలకు నీటిని పారించుకుని పంటలు పండించుకుంటున్నామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి లావణ్య, మండల ఏఈఓ హరిప్రసాద్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ల్యాండ్ పూలింగ్ ఇన్‌చార్జ్‌గా రాజేశ్వరి

సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ల్యాండ్ పూలింగ్ విభాగ ఇన్‌చార్జిగా డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరిని నియమించారు. అలాగే బుద్ధపూర్ణిమ ప్రాజెక్టు ఓఎస్‌డీగా డిప్యూటీ కలెక్టర్ కె.గోపీరామ్, ఓఆర్ఆర్ భూసేకరణ విభాగానికి డిప్యూటీ కలెక్టర్ వాసు చంద్ర, ఓఆర్ఆర్ భూసేకరణ పునరావాస విభాగానికి డి.అపర్ణ నియమితులయ్యారు.

ఆయకట్టు రైతుల ఆందోళన

- చివరి వరకు నీరందడం లేదంటూ మండిపాటు
- నాసిరకంగా జుంటుపల్లి ప్రాజెక్టు కాల్వ పనులు చేపట్టారంటూ ఆవేదన
- ఇరిగేషన్ అధికారుల తీరుపై ఆగ్రహం

యాలాల(తాండూరు):

తాండూరు డివిజన్ పరిధిలో కోటపల్లి తరువాత రెండో పెద్దదైన సాగు నీటి ప్రాజెక్టు జుంటుపల్లి ప్రాజెక్టు. మిషన్ కాకతీయలో చేపట్టిన నాసిరక మైన పనుల కారణంగా దిగువన ఉన్న ఆయకట్టుకు సాగునీరు అందడం లేదంటూ పలువురు రైతులు ఆందోళ నకు దిగుతున్నారు. ఈ విషయంలో ఇరిగేషన్ అధికారుల తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 24 అడు గుల నీటిసామర్థ్యం ఉన్న జుంటుపల్లి ప్రాజెక్టుకు దాదాపు 25 వందల ఎకరాల ఆయకట్టు ఉంది. జుంటుపల్లితో పాటు పగిడిపల్లి, అక్కంపల్లి, చెన్నారం, మల్‌రె డ్డిపల్లి, అగ్గనూరు, పేర్కంపల్లి, పేర్కంప ల్లితండాలకు చెందిన రైతుల భూములు ఆయకట్టులో ఉన్నాయి. అయితే మిషన్ కాకతీయలో భాగంగా గతేడాది రూ.2.50 కోట్లతో ప్రాజెక్టు అభివృద్ధి పనులు చేపట్టారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల్లో మట్టితీతతో పాటు దెబ్బతిన్న కాలువల్లో మరమ్మతు, బెడ్, సైడ్ వాల్ పనులు చేయాల్సి ఉంది. అయితే పను



కొనసాగుతున్న జుంటుపల్లి ప్రాజెక్టు కాల్వ పనులు

లు దక్కించుకున్న కాంట్రాక్టరు నాసిరక మైన పనులు చేయడంతో పాటు అసం పూర్తిగా పనులను చేపట్టాడని ఆయకట్టు రైతుల ఆరోపణ. ఈ విషయంలో ఎప్ప టికప్పుడు పర్యవేక్షించాల్సిన ఇరిగేషన్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహ రించడంతో పనులు నాసిరకంగా జరిగాయని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రాజెక్టు కాల్వల నుంచి ప్రవహించే నీరు చివరి ఆయకట్టుకు చేరడం లేదు. దీంతో పాటు కొందరూ కాల్వల్లో పైపులు వేసు కొని నీటిని తమ పొలాలకు తరలించు కుంటున్నారని అక్కంపల్లి గ్రామస్తుల వాదన. ప్రాజెక్టు కాల్వల్లో పేరుకుపో యిన మట్టి, సైడ్ షట్టర్లు ఏర్పాటు చేయ కపోవడంతో చివరి వరకు నీరు పారడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో గతంలో అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోలేదని వాపోతున్నారు. దీంతో విసుగు చెందిన అక్కంపల్లివాసులు వారం రోజుల నుంచి తాండూరు పట్టణంలోని ఇరిగేషన్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం, అధికారులతో వాగ్వాదాని కి దిగారు. ఇప్పటికైన అధికారులు స్పం దించి కాల్వల విషయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు పాటించి చివరి భూము లకు నీరందించే చర్యలు తీసుకోవాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే నాసిరకమైన పనులు



ప్రాజెక్టు అభివృద్ధి పనుల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పనులు నాసిరకంగా జరిగాయి. అధికారుల తీరు కారణంగానే నేడు ఆయకట్టు రైతులు అన్యాయానికి గురవుతున్నారు. ఎన్నోసార్లు ఈ విషయమై ఫిర్యాదు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదు. అధికారులే ఇందుకు బాధ్యత వహించాలి.

–సాయిలు, సర్పంచ్, అక్కంపల్లి



జుంటుపల్లి ప్రాజెక్టు



డీఈకి సమస్య వివరిస్తున్న అక్కంపల్లి రైతులు

తల్లికి సబితారెడ్డి నివాళి



తల్లి వెంకటమ్మ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సబితారెడ్డి

తాండూరు రూరల్: మండలంలోని కోటబాసుపల్లిలో మాజీ హోంమంత్రి సబితారెడ్డి తల్లి గోటిగ వెంకటమ్మ ప్రథమ వర్ధంతిని గురువారం నిర్వహించారు. సబితారెడ్డి కుటుంబ సమేతంగా ఆ గ్రామానికి చేరుకున్నారు. ముందుగా గ్రామ శివారులో ఉన్న తల్లిదం డ్రుల సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఇంటికి చేరుకుని గోటిగ వెంకటమ్మ చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పిం చారు. ఆమె సోదరులు గోటిగ నర్సింహారెడ్డి(బాబు), సుస్మీతారెడ్డిలు కూడా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆమె కుటుంబీకులు సద్గుణారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కార్తీక్‌రెడ్డి, స్రవంతి, కౌశిక్‌రెడ్డి, అశ్రి తారెడ్డి, కల్యాణ్‌రెడ్డి, శశికాంత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, తనిష్కరెడ్డి, తాండూరు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ సునీతా, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథ్‌గౌడ్, కౌన్సిలర్లు లింగదల్లి రవికుమార్, శ్రీనివాస్, నాయకులు శ్రీనివాస్‌చారీ, రియాజ్, భీమయ్య, డాక్టరు సంపత్, వెంకటేష్‌చారీ పాల్గొన్నారు.

మందుబాబులను పట్టించిన మేయర్

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ మేయర్ బొంతు రాంమోహన్ తన పర్యటనలో మందుబాబులను గుర్తించి రెడ్‌హ్యాండెడ్‌గా అక్కడే ఉన్న పోలీసులకు అప్పగించారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం మేయర్ బంజారాహిల్స్ రోడ్ నెం. 3లోని పంజగుట్ట హిందూశ్మశాన వాటిక ప్రాంతంలో పర్యటిస్తుండగా సమాధులపై కూర్చుని మద్యం సేవిస్తున్న ఇద్దరు యువకులను గుర్తించి అక్కడే ఉన్న ఎస్‌ఐ నాయ డుకు వారిని అప్పగించారు. వారి వివరాలు ఆరా తీయగా అందులో ఒకరు వెంకటేశ్వరకాలనీ డివిజన్ వార్డు కమిటీ సభ్యురాలి కుమారుడు కావడం గమనార్హం.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది

పరిగి: ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని, అంకితభావంతో నిర్వహించి ఆ వృత్తికి మరింత వన్నె తేవాల్సిన అవసరం ఉందని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్‌రెడ్డి అన్నారు. గురువారం పరిగి మండల పరిధిలోని చిట్యాల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆ పాఠ శాల ఉపాధ్యాయుడు శివరాజ్ ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శివరాజ్ దంపతులను హెచ్ఎం వెంకట్, పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జిల్లా ప్రధా నకార్యదర్శి కృష్ణారెడ్డి, లతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పదవి విరమణ పొందిన శివరాజ్ సేవలు కొనియాడారు. జిల్లా పరిషత్ చిట్యాల్ ఉన్నత పాఠశాలలో అసంపూ ర్తిగా ఉన్న ప్రహరీ నిర్మాణానికి తన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ. 5 లక్ష లు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆ ఉపా ధ్యాయ సంఘం నాయకులు గోవర్ధన్, విజయ్‌కుమార్, ఉస్మాన్, టీ. వెంకటయ్య, పీ. మధుసూధన్, శివరామ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల్ ఉన్నత పాఠశాలలో శివరాజ్ దంపతులకు సన్మానం

రైతులకు నగదు రహిత రుణాలు



డిజిటల్ లావాదేవీలపై మాట్లాడుతున్న అధికారిణి శిరీష



పాల్గొన్న సహకార సంఘం ఖాతాదారులు

- సహకార సంఘం ఖాతాదారులకు రూపే కిసాన్ కార్డులు
- డిజిటల్ లావాదేవీలపై అన్నదాతలు దృష్టి పెట్టాలి
- డీసీసీబీ బ్యాంకు అధికారిణి శిరీష వెల్లడి
- నావంద్గీలో రైతులకు అవగాహన

బషీరాబాద్(తాండూరు):

ఇకపై రైతులకు నగదు రహిత రుణాలు మంజూరు చేయనున్నట్లు డీసీసీబీ బ్యాంకు అధికారి శిరీష తెలిపారు. దీని కోసం జిల్లాలోని సహకార సంఘా లలో ఖాతాదారులుగా ఉన్న రైతులకు రూపే కిసాన్ కార్డులు జారీ చేశామన్నారు. గురువారం బషీరాబాద్ (నావంద్గి)సహకార సంఘం కార్యాలయంలో రైతులకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాబోయే కాలంలో బ్యాంకు ద్వారా రుణం పొందే రైతులకు రుణం మొత్తం వారి ఖాతాల్లో జమచేయడం జరుగుతందని తెలిపారు. రైతులు రూపే కిసాన్ కార్డులను ఉపయోగించి నగాదును ఏటీఎంలలో తీసుకోవచ్చని చెప్పారు. గతే డాది కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల రద్దు చేసినప్పుడు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, దీన్ని దృష్టిలో పెట్టుకొని నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహి స్తుందని చెప్పారు. దీని కోసం జిల్లాలో నాబార్డు ఆధ్వ ర్యంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో రైతులను డిజిటల్ లావాదేవీలు నిర్వహించేందుకు సన్నయత్తం చేస్తున్నట్లు వివరించారు. ఇకపై రైతులు మార్కెట్‌లో ఏదేని కొనుగోలు చేయాలన్నా రూపే కిసాన్ కార్డులను ఉపయోగించాలన్నారు. వాటిని ఎలా ఉపయోగించాల నేదానిపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు చె ప్పారు. నావంద్గి సహకార సంఘంలో 4,770 మంది స భ్యులు ఉండగా అందులో 1,551 ఖాతాదారులు ఉన్న ట్లు చెప్పారు. వీరిలో ఇప్పటి వరకు 1,262 మంది ఖా తాదారులకు రూపే కిసాన్ కార్డులు అందజేసినట్లు చెప్పారు. మిగత వారికి త్వరలోనే అందిస్తున్నట్లు తెలి పారు. అంతకు ముందు డిజిటల్ లావాదేవీలపై లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో నావంద్గి సహ కార సంఘం డైరెక్టర్ వీరారెడ్డి, సీఈఓ వెంకటయ్య, కంప్యూటర్ సంకేతిక ఆపరేటర్ అక్షిత్ పాల్గొన్నారు.

మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018

వెండితెర



హలో: ఏషియన్ శైలజ :
(వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
ఎంసీప : సినీమాక్స్
(వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
ఎంసీప :శాంత్‌మహల్
(తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



రోడ్డుకు ఎత్తులో మ్యాన్‌హోల్

అనంతగిరి: వికారాబాద్‌లోని అనంతగిరిపల్లిలో అండర్ డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ రోడ్డుకు ఎత్తుగా ఉండడంతో వాహణదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడ ప్రయాణించే సమయంలో ఆదమరిస్తే ఇక వాటికి ఢీకొట్టడమే. అధికారులు వెంటనే సీసీ రోడ్డు వేస్తేనే ఈ మ్యాన్‌హోల్స్ రోడ్డుకు దిగువగా వెళ్లే అవకాశం ఉంటుంది.

న్యూస్ బాక్స్

6న మండల సర్వ సభ్య సమావేశం

నవాబుపేట: ఎంపీపీ పాండురంగారెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్తయ్య తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, ఏఈలు హాజరుకావాలని ఆయన కోరారు.

నవాబుపేట ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా సత్యయ్య

నవాబుపేట: నవాబుపేట ఎంపీడీఓ ప్రమీల సెలవుపై వెళ్లారు. దీంతో నవాబుపేట ఎంపీడీఓ బాధ్యతలను వికారాబాద్ ఎంపీడీఓ సతయ్యకు ఇన్‌చార్జ్జి (అదనపు బాధ్యతలు) బాధ్యతలు అప్పగించారు. దీంతో ఈ నెల 20 వరకు ఎంపీడీఓగా సత్యయ్య విధులు నిర్వహించనున్నారు.

ధారూరు మండల సూపరింటెండెంట్‌గా విజయలక్ష్మి



ధారూరు: మండల సూపరింటెండెంట్‌గా విజయలక్ష్మి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమెను మండల సూపరింటెండెంట్‌గా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఆమె ఫారిన్ సర్వీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించింది. టెన్యూరై రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో రిపోర్టు చేశారు. ఈ పోస్టు చాలా కాలంగా ఖాళీగానే ఉంది.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



బంట్వారం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విశ్వం పంతులు



నవాబుపేట: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ధారూరు: మండల కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంపీపీ ఉమా పార్వతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఆయుత ధర్మ దీక్ష పోస్టర్ విడుదల

ధారూరు: మండల కార్యాలయంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఎంపీప ఉమాపార్వతి విడుదల చేశారు. ఈ నెల 7న గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ, పీఆర్‌టీయూ సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబు సింగ్, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పీఆర్‌టీయూ, టీఎస్‌సీపీఎస్‌ఈయూ సంఘాల నాయకులు సతీష్‌కుమార్, మల్లికార్జున్, గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్, ఎన్.ధన్‌రాజ్, బాలయ్య, వెంకటయ్య, అర్చన, కృష్ణమూర్తి, జలీల్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: గజ్వేల్‌ల్లో ఈ నెల 7న నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ మండలాధ్యక్షుడు ముస్తఫా అన్నారు. మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ అనిత, ఎంఈఓ గోపాల్, టీఎస్‌సీపీఎస్ ఈయూ కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను బార్వాద్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం కోట్‌పల్లి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి విశ్వంపంతులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అనంతపద్మనాభరావు, నర్సింలు, జనార్దన్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



దత్తాత్రేయరాజ్
ఎంపీడీఓ, మర్పల్లి

అంశం: మరుగుదొడ్ల నిర్మాణం

ప్రశ్న: స్వచ్ఛ్ భారత్ కార్యక్రమం కింద ఎన్ని గ్రామాలు తీసుకున్నారు?
జవాబు: మండలంలోని 19 పంచాయతీలు వాటి అనుబంధ గ్రామాలు 16 కలిపి 35 గ్రామాలను తీసుకున్నాం.
ప్రశ్న: మండలంలో ఇంకా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉంది?
జవాబు: మండలంలోని 19 పంచాయతీలకుగాను 5,545 మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉంది.
ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని మరుగుదొడ్లు నిర్మించుకున్నారు?
జవాబు: మండలంలో తమ సిబ్బంది ఇటీవల చేపట్టిన సర్వే ప్రకారం 4,132 మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఇందులో వివిధ రకాల ప్రభుత్వ పథకాల కింద 1,864 మరుగుదొడ్ల నిర్మించుకున్నారు.
ప్రశ్న: స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మించుకుంటే ఎన్ని నిధులు ఇస్తారు?
జవాబు: మరుగుదొడ్డి నిర్మించుకుంటే రూ.12 వేలు ఇస్తారు.
ప్రశ్న: అడ్వాన్సుగా డబ్బులు తీసుకోవచ్చా?
జవాబు: అడ్వాన్సుగా తీసుకునేందుకు వీలులేదు. స్వచ్ఛ్ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు నిర్మించుకుంటే సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు (ముగ్గురు) పేరిట ముందుగానే డబ్బులు జమచేస్తాం. రెండు గుంతలు తీసి ఫోటో ఆన్‌లైన్‌లో అప్‌లోడ చేస్తే రూ.6 వేలు ఇస్తాం.
ప్రశ్న: స్వచ్ఛ్ భారత్ విజయవంతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: స్వచ్ఛ్ భారత మిషన్ విజయవంతం కావాంటే ప్రతీ గ్రామంలో 100 శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నదే ముఖ్య ఉద్దేశం. అందుకు గాను ఇప్పటికే ప్రతి గ్రామంలో మూడు కమిటీలు వేశాం. ఇందులో ప్రచార కమిటీ, మెటేరియల్ కొనుగోలు కమిటీ, నిర్మాణ పనుల పరిశీలన కమిటీలు పనిచేస్తాయి.
ప్రశ్న: మండలంలో ఓడీఎఫ్ గ్రామంగా ఏమైనా ప్రకటించారా?
జవాబు: మండలంలోని పెద్దాపూర్ పంచాయతీని ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించాం.

– మర్పల్లి

మరుగుదొడ్డి తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

మోమిన్‌పేట: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి సర్పంచ్ వడ్ల చంద్రయ్య అన్నారు. మోమిన్‌పేటలో మరుగుదొడ్ల అవసరాలపై కళాజాత బృందంతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాల అవగాహన కల్పిస్తున్న ఇంకా చైతన్యం రాకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం నిధులిస్తున్న మరుగుదొడ్లు నిర్మించుకొలేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్ఆర్ఈజీఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా నిర్మించుకున్న వెంటనే రూ.12 వేలను లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. కళాకారులు బిక్షపతి ఆధ్వర్యంలో పాటల ద్వారా మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. తన కుటుంబ ఆరోగ్యంతో పాటు గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకుని, ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలకు మూడు ఎకరాలేదీ?



కమిటీని ఎంపిక చేస్తున్న నర్సింహ్మారెడ్డి

మోమిన్‌పేట: ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూ పంపిణీ పథకం ఏమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని ఇజ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మూడు ఎకరాల భూ పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని ప్రస్తుతం మొండి చెయ్యి చూపిందన్నారు. ఇజ్రాచిట్టంపల్లి కమిటీ అధ్యక్షుడిగా చందర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్, బూత్ కమిటీ అధ్యక్షుడిగా జైపాల్, యువజన కమిటీ అధ్యక్షుడిగా నాగరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుభాష్, గోవిందాపూర్ కమిటీ అధ్యక్షుడిగా గడీల గోపాల్‌రెడ్డి, బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఖాజామియా, రైతు సంఘం అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, సర్పంచ్‌లు రత్నమ్మ, పోచయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాగ్దాద్, నాయకులు వెంకట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
వికారాబాద్ | శుక్రవారం |
జనవరి | 5
విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to v

What can you say about their slope?



యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2 + x_1}{k+1}, \frac{ky_2 + y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $= \frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $\sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s = \frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m = \frac{y_2 - y_1}{x_2 - x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$\Rightarrow \left(\frac{2(4) + 3(-1)}{2+3}, \frac{2(-3) + 3(7)}{2+3}\right)$$

$$\Rightarrow \left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right) \Rightarrow \left(\frac{5}{5}, \frac{15}{5}\right) \Rightarrow (1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP = \frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP = \frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB} = \frac{3}{7}$

$\frac{AP}{AP + PB} = \frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB} = \frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2) + 4(-2)}{3+4}, \frac{3(-4) + 4(-2)}{3+4}\right)$$

$$P(x, y) = \left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) \Rightarrow \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1 + x_2}{2}, \frac{y_1 + y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5, -2) = \left(\frac{\frac{x}{2} + x + 1}{2}, \frac{\frac{y+1}{2} + y - 3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{\frac{x}{2} + x + 1}{2}\right) = 5 \Rightarrow \frac{x + 2x + 2}{4} = 5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2} + y - 3}{2}\right) = -2 \Rightarrow \frac{y + 1 + 2y - 6}{4} = -2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1 + x_2 + x_3}{3}, \frac{y_1 + y_2 + y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

$$\text{i.e. } (0,0) = \left(\frac{2 + x + 3}{3}, \frac{3 + y - 2}{3}\right)$$

$$(0,0) = \left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right) \Rightarrow \frac{5+x}{3} = 0 \Rightarrow x = -5$$

$\frac{y+1}{3} = 0 \Rightarrow y = -1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

$$\text{i.e. } \left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{5}{2}\right) \Rightarrow \frac{8+p}{2} = \frac{15}{2}$$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{(1.3) - (-3.7)}{-2.4 - (-1.4)}$$

$$= \frac{1.3 + 3.7}{-2.4 + 1.4} = -5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{-2 - 8}{(-2) - (-2)} = \frac{-10}{0} =$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$$

$$= \frac{1}{2}\left|0(0-2) + 3(2-0) + 0(0-0)\right|$$

$$= \frac{1}{2}|6| = 3 \text{ sq.units}$$

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC

$$\left(\frac{(-1) + 0 + (-5)}{3}, \frac{3 + 4 + 2}{3}\right) = (-2, 3)$$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

$$\text{i.e. } 2 = \frac{y_2 - y_1}{x_2 - x_1} \Rightarrow 2 = \frac{3-5}{x-2} \Rightarrow 2 = \frac{-2}{x-2}$$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$$\therefore \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right) = (1, -3) \Rightarrow \frac{x+4}{2} = 1$$

$$\Rightarrow \frac{x+4}{2} = 1 \Rightarrow x + 4 = 2 \Rightarrow x = -2$$

$$\Rightarrow \frac{y-1}{2} = -3 \Rightarrow y = -5$$

∴Other end point of daimeter is (–2, –5)

'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్, పెర్కకొండారం, నల్లగొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపొడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజి 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజి 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. 'ద్వినామీకరణం'లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. 'జాతి' అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తుల్లో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజి 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) ఎనిమేలియా

14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపొడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. 'ద్వినామీకరణం'ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. 'ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్' అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం 2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం 3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. 'ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ' అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బ్యాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బ్యాక్టీరియా 2) క్షయ బ్యాక్టీరియా 3) అల్సర్ బ్యాక్టీరియా 4) ప్లేగు బ్యాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్ 2) ఫ్లోరీ, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో 'జాతి'కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్ c) ఎల్లాప్రగడ సుబ్బారావు d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్ iii) పోలియో వ్యాక్సిన్ iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని 'సైటో బ్లాస్ట్' అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్ 3) గాల్జీ 4) అరిస్టాటిల్

39. 'అనాటమీ ఆఫ్ ప్లాంట్స్' గ్రంథ రచయిత?
1) నెహెమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్ b) వాట్సన్, క్రిక్ c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968 iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్ b) చార్లెస్ లయెల్ c) మాల్థస్ d) రుడాల్ఫ్ విర్చోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యులా డే సెల్యులే ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్చోవ్ 2) థియోడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటే 4) ఫంజి

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. 'మున్‌జెల్లీ' ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫోర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. 'స్లైమ్‌మోల్డ్స్' ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఘనంగా శంభీపూర్ రాజు జన్మదిన వేడుకలు



ఎమ్మెల్సీ, టీఆర్ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్‌రాజు జన్మదినం సందర్భంగా శుక్రవారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఎంపీ బల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పోతురాజు ప్రదర్శనకు జాతీయస్థాయి బహుమతి



అవార్డుతో అశోక్

తాండూరు: పట్టణానికి చెందిన కళాకారుడికి జాతీయ స్థాయి పురస్కారం లభించింది. రెండు రోజుల క్రితం ఢిల్లీలో ఒడిస్సా డ్యాన్స్ కల్చరల్ సెంటర్, జగన్నాథ్ మందిర్ న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో సాంస్కృతిక సంఖలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పోటీలకు తాండూరుకు చెందిన కళాకారుడు డాన్స్‌మాస్టర్ అశోక్ ఓపెన్ క్యాటగిరి షో విభాగంలో పోతు రాజు ప్రదర్శన నిర్వహించి అందరిని అలరించాడు. దీంతో అశోక్‌కు నిర్వహకులు జాతీయ స్థాయి ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

పార్కింగ్‌కు పన్నెండెకరాలు

- లారీల పార్కింగ్‌కు స్థలం కేటాయింపు
- రూ.110 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

తాండూరు టౌన్:

తాండూరులో లారీ పార్కింగ్ కోసం 12 ఎకరాల స్థలం కేటాయించినట్లు రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. తాండూరులోని విలియం మూన్ చౌరస్తా వద్ద లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని మంత్రి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణంలో లారీ పార్కింగ్ ఉండడం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులను తొలగించేందుకు కందనెల్లి సమీపంలో 12ఎకరాల స్థలం కేటాయించామన్నారు. త్వరలోనే అక్కడ పనులు ప్రారంభమవుతాయన్నారు. కాలుష్యం, ట్రాఫిక్ నివారణను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలోనే తొలి ఔటర్ రింగ్ రోడ్డును ప్రభుత్వం తాండూరుకు మంజూరు చేసిందన్నారు. సుమారు రూ.110 కోట్లతో తాండూరు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ప్రాంతంలో రింగురోడ్డు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. లారీ డ్రైవర్లకు శిక్షణ, లైసెన్సుల మంజూరు నిమిత్తం ఐదెకరాల భూమి తో పాటు రూ.5 కోట్లను ప్రభుత్వం మంజూరు చేయనున్నట్లు తెలిపారు. తాండూరు విలియంమూన్ చౌరస్తా నుంచి ఇందిరా చౌక్ వరకు రూ.7 కోట్లతో సిమెంటు రోడ్డుతో పాటు, డివైడర్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఇందిరాచౌక్ నుంచి రైల్వే స్టేషన్, చించోళి రోడ్డు మార్గంలో కూడా రోడ్డు వెడల్పు చేసి అధునాతన రోడ్డు వేయించనున్నట్లు మంత్రి చెప్పారు. తాండూరు పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ.50 కోట్లతో త్వరలోనే పనులు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎంఐడీసీ చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్, ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ సునీతాసంపత్, టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కరణం పురుషోత్తంరావు, పట్టణాధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, కౌన్సిలర్ సుమిత్‌గౌడ్, లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో జిల్లా వాసుల ప్రతిభ

వికారాబాద్ అర్బన్: తెలంగాణ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ఆధ్వర్యంలో మంచిర్యాల్‌లో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా వాసులు ప్రతిభ కనబర్చారు. పలు విభాగాల్లో వికారాబాద్‌కు చెందిన వారు గెలుపొందారు. ఈ పోటీల్లో 35 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయసు వారికి వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించారని గెలుపొందిన సభ్యులు తెలిపారు. కాగా 55 ఏళ్ల వారికి నిర్వహించిన 5 కిలోమీటర్ల వాకింగ్‌లో కె. సత్తయ్య ద్వితీయ స్థానం సాధించారు. అదేవిధంగా 35 ఏళ్ల విభాగంలో 5 కిలోమీటర్ల వాకింగ్‌లో రాజు మొదటి బహుమతి, రెండో బహుమతి కె. శ్రీనివాస్ గెలుపొందారు. 10 కి.మీ. రన్‌లో వి. రాజు మూడో బహుమతి గెలుపొందారు. 40ఏళ్ల మహిళ విభాగంలో 5కి.మీ రన్‌లో వరలక్ష్మీ మొదటి బహుమతి గెలుపొందారు. డిస్కస్‌త్రో 55ఏళ్ల విభాగంలో కె. రాజారెడ్డి ద్వితీయ బహుమతి సాధించారు. 35ఏళ్ల విభాగంలో లాంగ్ జంప్‌లో అమ్రాది ఆంజనేయులు మూడో బహుమతి గెల్చుకున్నారు.



ఐదు కిలోమీటర్ల వాకింగ్‌లో గెలుపొందిన రాజు, శ్రీనివాస్

క్రీడలతో మానసిక ప్రశాంతత

మర్పల్లి: క్రీడలతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ నర్సింహారెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ ఆధ్వర్యంలో మర్పల్లి జూనియర్ కళాశాలలో గురువారం మండల స్థాయిలో బాలురకు కబడ్డీ, బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రిన్స్‌పల్ నర్సింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించే క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని ఆయన అన్నారు. యువతీయువకులు తమకు నచ్చిన క్రీడలను ఎంచుకుని రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి మంచి ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఆయన అకాక్షించారు. అనంతరం ముగ్గులు, కబడ్డీ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ అనిల్, బాగ్ కన్వీనర్ శ్రీశైలం, మండల కన్వీనర్ మధుకర్, ఏబీవీపీ మండల నాయకులు గిరీష్, బాల్‌రాజ్, రమేష్, శేఖర్, రవీందర్, గురునాథ్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి ఆయా కళాశాళల, పాఠశాళల విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

స్వచ్ఛతపై ఢిల్లీ బృందం ఆరా

- నేరుగా కాలనీల్లోకి వెళ్లి సమాచారం సేకరణ
- కొనసాగుతున్న సర్వే



ఎన్నెపల్లిలో వివరాలు సేకరిస్తున్న ఢిల్లీ బృందం సభ్యుడు

వికారాబాద్ అర్బన్:

మున్సిపాలిటీలోని 'స్వచ్ఛ'తపై ఢిల్లీ బృందం ఆరాతీసింది. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా గురువారం ముగ్గురు సభ్యుల ఢిల్లీ బృందం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లోకి వెళ్లి మున్సిపల్ సేవలను పరిశీలించారు. ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన బృందం సభ్యులు ఎ. రవీందర్, మాణిక్యం, ప్రశాంత్‌లు మున్సిపల్ కమిషనర్ సత్యానారాయణ రెడ్డి, డీఈ సత్యనారాయణ, చైర్మన్ సత్యనారాయణను కలిసి పట్టణం వివరాలను తీసుకున్నారు. అనంతరం ముగ్గురు సభ్యులు విడివిడిగా పట్టణంలోని పలు వార్డులకు వెళ్లారు. ఈ సందర్భంలో వారి వెంట మున్సిపల్ సిబ్బందిని పంపించే ఏర్పాటు చేయగా సభ్యులు నిరాకరించారు. తాము మాత్రమే వార్డుల్లోకి వెళతామని సిబ్బంది సహకారం అవసరం లేదన్నారు. బృందం సభ్యులు ఏ వార్డుకు వెళుతున్నది మున్సిపల్ అధికారులుగాని సిబ్బందికి గాని తెలియనీయలేదు. పట్టణంలోని బీటీఎస్ కాలనీలో ఒక సభ్యుడు, ఎన్నెపల్లిలో ఒక సభ్యుడు నేరుగా నివాసాల వద్దకు వెళ్లి మున్సిపల్ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. స్థానికులను వివరాలు అడుగుతునప్పుడు సభ్యుడి చేతిలో సెల్ ఫోన్ ఉంటుంది. అందులో సిటీజన్ ఫీడ్ బ్యాక్ అనే యాప్ ఉంటుంది. ఆ యాప్ ఆన్‌చేసి స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తారు. స్థానికంగా ఉన్న సమస్యలను, మున్సిపల్ సేవలను చెబుతున్న వ్యక్తి యొక్క వివరాలు ఆ యాప్‌లో రికార్డు అవుతాయి. బృందం సభ్యులు స్థానికులను ఏఏ ప్రశ్నలు అడగాలి, ఏ వివరాలు తీసుకోవాలనే విషయం యాప్‌లో ఎప్పటికప్పుడు చూపిస్తుంది. యాప్‌లో అడిగిన ప్రశ్నలను మాత్రమే ఈ సభ్యులు స్థానికులను అడిగి అప్పటికప్పుడే వివరాలు పంపిస్తుంటారు. కొన్ని వివరాలను సభ్యులు రాసుకోవడం జరుగుతుంది. గురువారం ఇద్దరు సభ్యులు స్థానికుల నుంచి వివరాలు సేకరించగా ఒక సభ్యుడు మున్సిపల్ ద్వారా చేపట్టిన పలు కార్యక్రమాలు, పారిశుద్ధ్య వివరాలను, ఇతర వివరాలను కార్యలయంలోనే ఉండి సేకరించారు. క్షేత్ర స్థాయిలో ప్రధానంగా స్వచ్ఛ సర్వేక్షన్ పరిధిలోకి వచ్చే విషయాలపైనే బృందం సభ్యులు వివరాలు సేకరించారు. పారిశుద్ధ్యం, చెత్త కుండీల ఏర్పాటు, పబ్లిక్ టాయిలెట్స్, పార్కుల నిర్వాహణ, ప్లాస్టిక్ వినియో గం వంటి అంశాలపై ఎక్కువగా సమాచారం తీసుకున్నారు.



పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ సిబ్బంది



పట్టణంలోని ఓ కిరాణ షాపు వద్ద వివరాలు సేకరణ

కాగా శుక్రవారం కూడా పట్టణంలో సమాచార సేకరణ జరుగుతుందని కమిషనర్ సత్యానారాయణ రెడ్డి తెలిపారు.

పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛ సర్వేక్షన్ బృందం వికారాబాద్‌కు రావడంతో మున్సిపల్ సిబ్బంది, వాసన్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. వార్డుల వారీగా బృందాలు ఏర్పడి ఆయా వార్డుల పరిధిలోని పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. నెల రోజులుగా స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంలో చేపట్టిన వివరాలను విద్యార్థులకు వివరించారు. ప్రతి పాఠశాలలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలని యజమానులకు సూచించారు. విద్యార్థులు కూడా ఆరుబయట మల మూత్ర విసర్జనలు చేయరాదని తెలిపారు.



కొడంగల్: పట్టణంలోని బస్టాండ్ నుంచి రావులపల్లికి వెళ్లే ప్రధాన రహదారిలో లాహోటీ కాలనీ కమాన్ దగ్గర గుంత తవ్వి వదిలేశారు. మిషన్ భగీరథలో భాగంగా పైప్‌లైన్ వేయడానికి రెండు నెలల క్రితం గుంత తవ్వి పైప్‌లు బిగించలేదు. తవ్విన గుంతను మూయలేదు. దీంతో దుకాణాదారులతో పాటు వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9494018280

దడ పుట్టిస్తున్న డివైడర్లు

- నిత్యం ప్రమాదాలే..
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- నాలుగు రోడ్లలోనూ ఇదే దుస్థితి
- పట్టించుకోని అధికారులు

కొడంగల్: పట్టణంలో రోడ్డు విస్తరణ చేపట్టారు. ఇందులో భాగంగా రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేశారు. అయితే డివైడర్లు ప్రారంభమయ్యే చోట ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అంబేద్కర్ చౌరస్తా నుంచి తాండూరు రోడ్డు, మహబూబ్‌నగర్, యాద్గిర్, పరిగి మార్గాల్లో నాలుగు దిక్కులా రోడ్డు డివైడర్లు నిర్మించారు. వాటి నిర్మాణంలో చేపట్టాల్సిన ప్రమాణాలను పాటించలేదనే విమర్శలు వస్తున్నాయి. ద్విచక్ర వాహనం నుంచి భారీ వాహనాల వరకు డివైడర్లను ఢీకొని ఆస్తి నష్టం జరుగుతోంది. పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగినా ఇప్పటి వరకు డివైడర్ల దగ్గర సిగ్నల్స్ ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగుతోంది. కనీసం రేడియం స్టిక్కర్లు పెట్టించినా ప్రమాదాలను కొంతవరకు తగ్గించవచ్చని వాహనదారులు కోరుతున్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకుండా డివైడర్లు నిర్మించడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయనే అపవాదు ఉంది. కొడంగల్–మహబూబ్‌నగర్, హైదరాబాద్–బీజాపూర్ అంతరాష్ట్ర రహదారుల్లో బస్టాండ్‌కు నాలుగు వైపులా నిర్మించిన డివైడర్ల దగ్గర హెచ్చరిక బోర్డులు పెట్టలేదు. డివైడర్ల నిర్మాణంలో నాణ్యత పాటించకపోవడం వల్ల రోడ్డు మధ్యలో నిర్మించిన కట్టలు పగిలిపోతున్నాయి. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మూడేళ్ల నుంచి ఇప్పటి వరకు 25కు పైగా ప్రమాదాలు జరిగాయి. గతం నుంచి పరిశీలిస్తే మొదట్లో ఎస్‌బీహెచ్ ముందు క్వాలీస్ వాహనం డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. కొడంగల్‌కు చెందిన వ్యాపారి ఒకరు సిటిజన్ క్లబ్ ముందు డివైడర్‌ను ఢీకొట్టబోయి త్రుటిలో తప్పించుకున్నారు. బస్టాండ్ దగ్గర అంబేడ్కర్ కూడలిలో షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టింది. హైదరాబాద్ నుంచి వస్తున్న లారీ పరిగి రోడ్డులో డివైడర్‌ను ఢీకొట్టింది. యాద్గిర్ రోడ్డులో పలుమార్లు లారీలు డివైడర్లను ఢీకొన్నాయి. కోస్గి రోడ్డులో పలుమార్లు లారీలు డివైడర్లను ఢికొట్టాయి. ఆస్తి నష్టం జరిగింది. సంబంధింత అధికారులు పట్టించుకోవాలి.



డివైడర్‌ను ఢీకొట్టిన లారీ (ఫైల్)

సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



రోడ్డు డివైడర్ల దగ్గర సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి. రేడియం స్టిక్కర్లు అంటించాలి. కనీసం హెచ్చరిక బోర్డులు పెట్టకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాలను నివారించాలి.

– మురహరి వశిష్ట, కొడంగల్

న్యూస్ బాక్స్

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



నివాళులు అర్పిస్తున్న నాయకులు

కొడంగల్ రూరల్: మండల బీసీ బాలికల, బాలుర వసతి గృహాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బీసీ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పూలే సేవలను కొనియాడారు. దేశంలో పాఠశాలలను స్థాపించి విద్యాభివృద్ధికి ఎం తో సేవ చేశారని చెప్పారు. సంఘ సంస్కర్తగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జి ల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్య ద్ షకూర్, తాండూరు నియోజకవర్గ ప్రధా న కార్యదర్శి రాజ్‌కుమార్, సర్దా ్ర్ పటేల్ యూత్ అసోషియేషన్ అధ్యక్షుడు కేఎన్.రాజు, వసతిగృహాల సిబ్బంది పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే బలహీన వర్గాల మహిళల ఆశాజ్యోతి అని టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని సావిత్రీబాయిపూలే జయంతి వేడుకల్లో భాగంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే తన భర్త జ్యోతిరావు పూలే స్ఫూర్తి, ప్రోత్సాహంతో విద్యను అభ్యసించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఎదిగారని చెప్పారు. టీమాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు బుస్స చంద్రయ్య, కొత్తూరు చంద్రయ్య, నర్సింలు, బాబయ్య, గోపాల్, సాయిలు, కాశమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన గ్రామజ్యోతి శిక్షణ

బొంరాస్‌పేట: గ్రామస్థాయిలో ఉండే అన్ని రకాల కమిటీలకు నెల రోజులుగా ఇస్తున్న గ్రామ జ్యోతి శిక్షణ గురువారంతో ముగిసిందని శిక్షణ రిసోర్స్ పర్సన్‌లు (టీఓటీ) వెంకట్రాములు, శకనప్పలు తెలిపారు. డిసెంబర్ 4 నుంచి మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లోని కమిటీలకు శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. గ్రామ స్థాయిలో ఉండే 7 రకాల కమిటీలైన పారిశుద్ధ్యం, తాగునీరు, పౌష్టికాహారం, ఆరోగ్యం, విద్య, సామాజిక భద్రత, పేదరిక నిర్మూలన, సహజ వనరులు,వ్యవసాయం, మౌలిక వసతుల కమిటీలకు సంబంధించిన సభ్యులకు విధులు,బాధ్యతల గురించి శిక్షణ ఇచ్చినట్లు వివరిం చారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమ ంలో వార్డు సభ్యులు,ఆయా కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



గ్రామజ్యోతి సభ్యులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం

ముదిరాజ్ గ్రామ కమిటీ ఎన్నిక

బొంరాస్‌పేట: మండల పరిధిలోని సాలీండాపూర్‌లో గురువారం ముదిరాజ్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాములు, ఉపాధ్యక్షుడిగా బిచ్చప్ప, ప్రధాన కార్యదర్శిగా అంజిలయ్య, కార్యదర్శిగా శ్రీను, కోశాధికారిగా మల్కప్పతో పాటు హన్మయ్య, పెంటయ్య, దస్తయ్య, సురేశ్‌ను సభ్యులుగా ఎన్నుకున్నారు. ముదిరాజ్‌లు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదగాలని చెప్పారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు తిరుపతయ్య, వెంకటయ్య, రమేశ్, వేమన, రవీందర్, అనిల్, బాలప్ప, రాజబాబు, వెంకటయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

రేపు వికలాంగులకు బస్‌పాస్‌లు

బొంరాస్‌పేట:

మండల పరిధిలోని ఆయా గ్రామాల వికలాంగులకు ఈనెల 6న ఐకేపీ కార్యాలయంలో ఉచితంగా బస్‌పాస్‌లు అందజేయనున్నట్లు పరిగి ఆర్టీసీ డిపో మేనేజర్ మోహన్‌రావు తెలిపారు. ఉచిత బస్‌పాసులకు సదరం సర్టిఫికెట్(వికలత్వ ధ్రువీకరణ పత్రం) ఉన్నవారు అర్హులని చెప్పారు. సర్టిఫికెట్‌తో పాటు ఫొటో, రూ.30 అందజేయాల్సి ఉంటుందని తెలిపారు. బస్సుపాస్‌ల కోసం డిపోల వద్ద ఇబ్బందులు పడకుండా మండల స్థాయిలోనే బస్‌పాస్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు డీఎం తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లోకల్ వాయిస్

ప్రవేశద్వారం తొలగించాలి



కొడంగల్: మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామ ప్రవేశద్వారం శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఏర్పడింది. ప్రమాదవశాత్తు కూలితే పెను ప్రమాదం జరిగే అవకాశం ఉంది. అధికారులు ఈ విషయంలో స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలి. దీంతోపాటు ఊరుచుట్టూ ఉన్న కందకాన్ని పూడ్చివేయాలి.

-కేశవులు, పర్సాపూర్

రోడ్డు వేయాలి



మండల పరిధిలోని నందిగామ నుంచి బుర్జుఖాన్‌పల్లికి రోడ్డు సౌకర్యం సరిగా లేదు. గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షాకాలంలో వాహనాలు వెళ్లలేని పరిస్థితి. గ్రామంలో సుమారు నాలుగువందల జనాభా ఉంది. ఆర్అండ్‌బీ అధికారులు స్పందిస్తే బాగుంటుంది.

-వెంకటేశ్, బుర్జుఖాన్‌పల్లి



న్యూస్ బాక్స్

రైతులకు సబ్సిడీపై జింక్ సల్ఫేట్

కొడంగల్ రూరల్: మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో 50శాతం సబ్సిడీపై రైతులకు జింక్ సల్ఫేట్ అందుబాటులో ఉందని ఏఓ బాలాజీప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. 10 కేజీల జింక్ సల్ఫేట్ బ్యాగు రూ.196 సబ్సిడీతో పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులు తమ పాస్‌బుక్, ఆధార్‌కార్డుతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో అందించాలని సూచించారు.

బొంరాస్‌పేట: యాభై శాతం రాయితీతో జింక్ సల్ఫేట్‌ను రైతులకు అందివ్వనున్నట్లు మండల ఏఈఓలు భార్గవి, రమేశ్, రేణుక తెలిపారు. ప్రస్తుతం సాగులో ఉన్న వరి పంటకు జింక్‌లోపం నివారించేందుకు వ్యవసాయ శాఖ నుంచి 50 శాతం రాయితీతో జింక్ సల్ఫేట్ అందిస్తున్నామన్నారు. రైతులు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించి తీసుకోవాలని సూచించారు.

నేడు మండల సమావేశం

యాలాల: మండల సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ సాయన్నగౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సునీతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సమీక్ష సమావేశం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

బీజేపీ పటిష్టతకు కృషి

తాండూరు టౌన్: నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బీజేపీని పటిష్ట పరుస్తామని తాండూరు అసెంబ్లీ కన్వీనర్ పూజారి పాండు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న పెద్దేముల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాదరావు, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్‌లు హాజరవుతారన్నారు. పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ హవా కొనసాగుతుందని ఆయన అన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

వికారాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం హామీని పూర్తిగా మర్చిపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో కనీస వసతులకు నోచుకోవడం లేదన్నారు. వసతిగృహాల్లోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వానికి చెలనం లేదని ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యాదగిరి ఉన్నారు.



రోడ్డు గుంతలమయం..

కొడంగల్: పట్టణం నుంచి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లే అంతర్ రాష్ట్ర రహదారిపై గుంతల ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆర్అండ్‌బీ సిబ్బంది ప్రమాద హెచ్చరికలుగా కట్టెలను పెట్టి చేతులు దులిపేసుకుంటున్నారు. రహదారిపై వాహనాలు వేగంగా వస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

కుల వృత్తులపై విద్యార్థులకు అవగాహన

తాండూరు: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు గ్రామీణ ప్రాంత సంప్రదాయంపై అవగహన కల్పించారు. గురువారం పలు గ్రామాలలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పనులకు సంబందించి చెరువులను పరిశీలించారు. కాకతీయుల కాలంలో గొలుసు కట్టు చెరువులుగా ఉండేవని, చెరువుల ద్వారా సాగునీటితో పాటు పశుపక్షాదులన్నింటికీ చెరువులే ఆధారమని పాఠశాల చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం కులవృత్తులపై అవగహన కల్పించారు. కుమ్మరులు కుండలు తయారు చేసే విధానాన్ని తిలకించారు. స్టీల్ పాత్రలు లేని రోజుల్లో మట్టి పాత్రలతోనే జీవనం సాగేదని వివరించారు. మట్టి ద్వారానే కుండలు, అటకలు, కాగులు, రంజన్‌లు, దీపాంతలతోపాలు పలు రకాల వస్తువులను తయారు చేసేవారని కుమ్మరి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల సర్వోత్తంరెడ్డి, 6, 7 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.



కుండల తయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

రేషన్ సరుకుల కోసం ఆందోళన

యాలాల: రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని బెన్నూరు వాసులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై గురువారం తహసీల్దార్ అశోక్‌కుమార్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో దాదాపు 100 రేషన్ కార్డులకు సంబంధించి నవంబరు నెలలో రేషన్ సరుకులను డీలర్ పంపిణీ చేయలేదని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. డిసెంబరు నెలలో మాత్రం 30 మందికి సరుకులను పంపిణీ చేశారని, మిగతా వారి విషయమై ప్రశ్నిస్తే పై నుంచి సరుకులు రాలేదని సమాధానమిచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇలా రెండు నెలల నుంచి దాదాపు 70 రేషన్ కార్డులకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీ సరిగ్గా జరగలేదని ఫిర్యాదు చేశారు.

ఈ విషయమై తహసీల్దార్ పూర్తి విచారణ చేపట్టి సరుకులు రానీ వారికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.



తహసీల్దార్ ఎదుటు ఆందోళన చేస్తున్న బెన్నూరు వాసులు

మట్టిని అమ్ముకుంటుండ్రు

పెద్దేముల్:

సంగారెడ్డి- పెద్దేముల్ ప్రధాన రోడ్డు మార్గంలోని బుద్దారం గ్రామం వద్ద బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. ఈ బ్రిడ్జి పనుల కోసం జేసీబీలతో రోడ్డును తవ్వుతున్నారు.అయితే సదరు కాంట్రాక్టర్ తవ్విన మట్టిని అక్రమంగా పొలాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

రెండు రోజులుగా మట్టి తవ్వి ఇతర పొలాలకు డబ్బులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులకు విన్నవించినా స్పందించడంలేదన్నారు. పనుల వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న దృశ్యం

మైనార్టీ గురుకులాన్ని సందర్శించిన అధికారులు

బొంరాస్‌పేట:

మండల పరిధిలోని చిల్మల్‌మైలారంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను గురువారం ఎంపీడీఓ హరినందన్‌రావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు సందర్శించారు. పాఠశాలలో విద్యాబోధన, భోజనం తదితర అంశాలను పరిశీలించి తరగతులవారీగా విద్యార్థుల సామార్థ్యాన్ని పరీక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ బాబుసింగ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

6,7 తేదీల్లో యువజనోత్సవాలు

తాండూరు టౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 6,7 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ నగర అధ్యక్షుడు నరహరిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 12వ తేదీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, త్రోస్ వంటి క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తిగత పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ.2 వేలు, రూ.1500, రూ.1000 నగదు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే వాలీబాల్ ప్రథమ, ద్వితీయ జట్లకు రూ. 10 వేలు, రూ. 5వేల నగదును అందించనున్నట్లు తెలిపారు. మొత్తం 12 ఈవెంట్లలో జరుగనున్న పోటీల్లో పాల్గొన దలిచిన యువతీ, యువకులు ఆధార్‌కార్డుతో నేటి సాయంత్రంలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 6వ తేదీ ఉదయం 9గంటలకు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుంచి తాండూరు వరకు 5కె రన్ నిర్వహించనున్నామన్నారు. ఈ మారథాన్ రేసులో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, భాగ్ కన్వీనర్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కో కన్వీనర్ శివకుమార్, కార్యదర్శి నందీశ్వర్, నరేష్, సిద్ధు తెలిపారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

తాండూరు రూరల్: మండలంలోని గోనూర్ అనుబంధ గ్రామం వీర్‌శెట్టిపల్లిలో వివేక్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. వివేక్‌సేవా సమితి ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తికావడంతో వీర్‌శెట్టిపల్లి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేద వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. వివేక్ సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివేక్ సేవా సమితి వ్యవస్థాపకులు వీరభద్రప్ప,అధ్యక్షులు మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, విశ్రాంతి ఉపాధ్యాయులు సాయిరెడ్డి, యువకులు నర్సింహ, నరేష్, శ్రీనివాస్, వెంకటప్ప, రాఘవేంధర్‌లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడుగురికి వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గురువారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దత్తు, ధారూర మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
పరిగి:
90102 99041,
94900 20475,
గండేడ్:
94418 34777
కుల్కచర్ల:
96661 51575
దోమ:
9490728922
పూడూరు:
98490 79773

సాక్షి
వికారాబాద్
మన పరిగి
శుక్రవారం | జనవరి | 5 | 2018



మురుగుతో తంటా..

- దుర్వాసనతో కస్తూర్బాగాంధీ విద్యార్థినుల సతమతం
- పాఠశాల పక్కనే డ్రైనేజీ లీకేజీ
- విజృంభిస్తున్న దోమలు
- అనారోగ్యం బారిన సిబ్బంది, విద్యార్థినులు



కుల్కచర్లలోని కస్తూర్బా పాఠశాల పక్కన తిష్ట వేసిన మురుగునీరు

కుల్కచర్ల:

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు దుర్వాసనను భరించలేకపోతున్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో వ్యాధుల బారిన పడే ప్రమాదం పొంచి ఉంది. ముక్కుకు గుడ్డ కట్టుకొని విద్యార్థులు ఉంటున్నారు. బాలికలు, ఉపాధ్యాయులు దుర్వాసన తట్టుకోలేకపోతున్నారు. వసతిగృహం పక్కన మురుగు కాల్వ పారుతూ వ్యాధులు వెదజల్లే అవకాశ ఉంది. ఇప్పటికే మండల నుంచి జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదు.

డ్రైనేజీ లీకేజీతో..

మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు బాలికలు చదువుకుంటున్నారు. ప్రసుత్తం ఈ పాఠశాలలో 220 మంది విద్యార్థినులు ఉంటున్నారు. ఈ పాఠశాల పక్కనే గిరిజన వసతి గృహం, ఆశ్రమ పాఠశాల ఉంది. ఈ పాఠశాలలో 450 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ రెండు పాఠశాలల డ్రైనేజీ పైప్‌లైన్ లీకేజీలతో మురుగునీరు అంతా కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రహరీగోడ పక్కన నిలిచిపోతోంది. గతంలో దీనిని కాలువల ద్వారా పొలాలకు తీసే వారు. మూడేళ్లుగా పొలాలకు వదలడం లేదు. దీంతో ప్రహరీ పక్కనే పెద్ద గుంతలోకి మురుగు నీరు చేరుతోంది. అక్కడే గుంతలో ఉండిపోవాల్సిందే. ఈ నీరు అక్కడే తిష్ట వేయడంతో కస్తూర్బా పాఠశాలలోకి చేరుతోంది. ఈ మురుగు నీటి నిల్వతో దోమలు విజృంభిస్తున్నాయి. రాత్రి, పగలు దోమల మోతతో విద్యార్థినిలు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఈ దుర్గంధమైన వాసనలో ప్రశాంతంగా ఇబ్బందికరంగా విద్యార్థులు ఉంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని విద్యార్థినులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

దుర్వాసనను భరించలేకపోతున్నాం

పాఠశాల పక్కన ఉన్న డ్రైనేజీతో దుర్వాసన వెదజల్లుతోంది. ఇక్కడికి వచ్చిన వారు కొద్ది సమయం ముక్కు మూసుకుంటున్నారు. మేం 24 గంటలు ఇక్కడే ఉంటున్నాం. మేం భరించలేకపోతున్నాం. మా పరిస్థితి ఎవరితో చెప్పుకోవాలి. అధికారులు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు.

– సునీత, విద్యార్థిని, కస్తూర్బా పాఠశాల

ఎవరూ స్పందించడం లేదు

సుమారు నాలుగేళ్లుగా పాఠశాలకు వచ్చిన ప్రతి అధికారికి నేరుగా చూపిస్తూనే ఉన్నాం. అయినా ఇప్పటివరకు ఎవరూ చర్యలు తీసుకోలేదు. మురుగుకాల్వ నిర్మాణాలు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. ఈ వాసనతో ప్రశాంతంగా ఉండలేకపోతున్నాం. ఎన్ని రోజులు భరించాలి ఈ వాసన.

– అంజలి, విద్యార్థిని, కస్తూర్బా పాఠశాల

అధికారులకు ఫిర్యాదు చేస్తున్నాం



ప్రతి సమావేశంలో అధికారులకు ఫిర్యాదు చేస్తునే ఉన్నాం. పాఠశాల వచ్చిన ప్రతి అధికారికి పిర్యాదు ఇవ్వడం తోపాటు నేరుగా అక్కడికి తీసుకపోయి నేనే చూపిస్తున్నాను. ప్రజా ప్రతినిదులకు కూడ నేరుగా కలిసి సమస్య విన్నవిస్తున్నాను. అయినా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు. అధికారులు సమస్య పరిష్కరించాలి.

– దేవి ,ప్రిన్సిపల్ కస్తూర్బా పాఠశాల. కుల్కచర్ల

న్యూస్ బాక్స్

ప్రతి కార్యక్రమం రికార్డుగా ఉండాలి



లింగంపల్లిలో రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కుల్కచర్ల: గ్రామానికి సంబంధించిన ప్రతి రికార్డు పంచాయతీ కార్యాలయంలో తప్పనిసరిగా ఉండాలని ఎంపీడీఓ తారీక్ అన్వర్ సూచించారు. మండల పరిధిలోని లింగంపల్లిలో గురువారం పర్యటించారు. పంచాయతీకి సంబంధించిన జనన, మరణ, ఓటర్ల రికార్డులతో పాటు ఎన్ని బోరుబావులు, ఎన్ని చేతిపంపులు, ఏఏ ప్రభుత్వ భవనాలు ఉన్నాయో పరిశీలించారు. గ్రామంలోని పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి, బాలింతలు, గర్భిణీలకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

కుల్కచర్ల: మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం లయన్స్ క్లబ్ ప్రతినిధులు కళ్ల అద్దాలు గురువారం పంపిణీ చేశారు. గత అక్టోబర్‌లో పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించగా అద్దాలు అవసరమైన వారిని గుర్తించారు. కార్యక్రమంలో మండల విద్యాదికారి అబిబ్ హమ్మద్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు కళ్ల అద్దాలను పంపిణీ చేస్తున్న విద్యాధికారి

పరిగిలో డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



మురుగు కాల్వ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

పరిగి: నియోజకవర్గాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చేందుకు చిత్తశుద్ధితో ప్రభుత్వం పనిచేస్తోందని టీఆర్ఎస్ నాయకుడు కొప్పుల మహేశ్‌రెడ్డి తెలిపారు. పరిగిలోని టెలిఫోన్ ఎక్చేంజ్ చౌరస్తా సమీపంలో గురువారం మురుగు కాల్వ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.5 లక్షల ఎమ్మెల్సీ నిధులతో ఈ పనులు చేపడుతున్నామని, టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పరిగి పంచాయతీతో పాటు నియోజకవర్గం కూడా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చేలా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసేలా సంక్షేమ పథకాలను చేపడుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు మీర్ మహేమూద్‌అలీ, నార్మాక్స్ డైరక్టర్ ప్రవీణ్‌రెడ్డి, బీ.రవికుమార్, రహీమ్, విజయ్ కుమార్‌రెడ్డి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాకంచర్లను ప్రత్యేక పంచాయతీగా చేయాలి



వికారాబాద్ జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రాకంచర్ల నాయకులు

పూడూరు: పనుల నిమిత్తం గ్రామ పంచాయతీకి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని ప్రత్యేక పంచాయతీగా మార్చాలని మాజీ సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. తిర్మలాపూర్ పంచాయతీకి అనుబంధ గ్రామమైన రాకంచర్లను ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో కలిసి గురువారం జాయింట్ కలెక్టర్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. పూడూరు ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పంచాయతీ కార్యాలయానికి వెళ్లాలంటూ 3 కిలోమీటర్లు నడవాల్సి వస్తోందని వాపోయారు. రాకంచర్ల గ్రామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. పేరుకే బీజాపూర్ హైవేపై ఉన్నట్లే కాని అన్ని ఇబ్బందులేనని చెప్పారు. జేసిని కలిసిన వారిలో రాకంచర్ల ఆలయ కమిటీ చైర్మన్ నర్సిములు, నాయకులు బిక్యానాయక్, జంగయ్య, భీంరెడ్డి, యాదయ్య, మల్లేశ్, శివకుమార్, నర్సిములు, రాజు తదితరులు పాల్గొన్నారు.



వెండితెర



హలో: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఇ..ఈ: భవానీ 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
ఎంసీఏ:
శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

న్యూస్ బాక్స్

18న పరిగి మండల సర్వసభ్య సమావేశం

పరిగి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 18న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ విజయప్ప గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పరిగిలో మండల కార్యాలయంలో ఉదయం 11గంటలకు ఎంపీపీ జ్యోతి అధ్యక్షతన సమావేశం కొనసాగుతుందని వివరించారు. సమావేశంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, డివిజన్, మండలస్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడుగురికి వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గురువారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు దత్తు, ధారూర మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

కుల్కచర్ల: సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల పరిధిలోని చౌడపూర్ కాంప్లెక్స్ పరిధి ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సన్మానించారు. చౌడపూర్ అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘణంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు, డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ ఉమాపతిరెడ్డి, మండల విద్యాధికారి అబిబ్ హమ్మద్, శ్రీను, కరుణాకర్, వెంకటయ్య, చెన్నప్ప, అశోక్, దాసు పాల్గొన్నారు.

వందశాతం మరుగుదొడ్లు పూర్తవ్వాలి

దోమ: మండల పరిధిలోని ప్రతి గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపీడీఓ నాగప్రత్యూష సూచించారు. గురువారం బాస్పల్లి గ్రామంలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించి, నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు నిర్మించుకుని గ్రామ పరిశుభ్రతలో పాలు పంచుకోవాలని సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణాలతో ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఉపాధి హామీ సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ అనంతయ్య, సూపరింటెండెంట్ హరినాథ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి జైకిషన్ పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణానికి ముగ్గు వేస్తున్న అధికారులు

విలువలతో కూడిన విద్య అందించాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పరిగి: నేటితరానికి విలువలతో కూడిన నైతిక విద్య అందిచాల్సిన అవసరం ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాద్‌రావు గుర్తుచేశారు. పరిగిలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం (తపస్) క్యాలెండర్‌ను గురువారం పరిగిలో ఆవిష్కరణ జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యలో గుణాత్మకత, నైతిక విలువలు ఎంతో అవసరమని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు జాక వెంటేశం, కార్యదర్శి మహేందర్ బహద్దూర్ మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానం అమలు చేసేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షకు పూర్తి మద్దతు తెలిపుతున్నట్లు ప్రకటించారు. పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీఈటీ, పండింట్ పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ అంజి లయ్య, ఆ సంఘం నాయకులు లక్ష్మణ్, గోపాల్, జంగయ్య, చంద్రమౌళి, సంతోశ్, రమేశ్, బాలకృష్ణ, చంద్రశేఖర్, శ్రీనివాస్, కృష్ణ, సాయిబాబా, లక్ష్మినర్సింహ్మా, నవీన్‌కుమార్, బీజేపీ నాయకులు రాంచందర్, హరికృష్ణ పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటుకావాలి

మోమిన్‌పేట: గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఐకేపీ డీపీఎం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 15 నుంచి 20 మంది డ్వాక్రా సంఘాల సభ్యులతో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం, మహిళా పశుపోషణ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంఘంలో ఉన్న సభ్యులు సభ్యత్వ నమోదు కింద రూ.100లు, వాట మూలధనం రూ.500లు చెల్లించాలన్నారు. సభ్యులు సొంతంగా వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఐకేపీ నుంచి సంఘాలకు రూ.25 వేలను అందిస్తుందన్నారు. రెండో విడతలో ఇంకో రూ.25 వేలను ఇవ్వడంతో వాటిని సంఘ సభ్యుల అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. పల్లె ప్రగతి కింద అధికారులు మహిళా రైతులకు అన్నివిధాల శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. తీగ జాతి కూరగాయలు పండించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో సబ్సిడీపై పందిరిని వేయించుకునేందుకు నిధులు మంజూరుచేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 164 మహిళ రైతు సంఘాలు, 44 మహిళ పశు పోషణ సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాడుతాం



మోమిన్‌పేటలో క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంపీపీ తదితరులు

మోమిన్‌పేట: ఉద్యోగుల పట్ల శాపంగా మారిన సీపీఎస్ రద్దు కోసం తనవంతు కృషి చేస్తానని ఎంపీపీ నిఖితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహ్మరెడ్డితో కలిసి టీయూటీఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఏళ్లుగా కొనసాగుతున్న సీపీఎస్ రద్దుకు ఉపాధ్యాయ సంఘాలు తీవ్రమైన కృషి చేస్తున్నాయన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, ఎంఈఓ శంకర్, ఎస్‌టీఓ గణేశ్, టీయూటీఎఫ్ మోమిన్‌పేట, బంట్వారం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య, డి.రమేశ్, సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్యానాయక్, కార్యదర్శి దేవయ్య, రాష్ట్ర అసోసియెట్ అధ్యక్షుడు వై.రాజ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం ముదిరాజ్, ఉపాధ్యాయులు దశమణి, ప్రభాకర్, మేఘమాల, అశోక్, మల్లేశం, వెంకటయ్య, సుజాత, పాండు, రమేశ్, వెంకటచారీ, శంకర్, శ్రీనివాస్, ప్రభయ్య, నాగేశ్వర్, రాఘవేందర్, మొగులయ్య, కృష్ణవేణి, యశోద, లక్ష్మి, నర్సమ్మ పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మాణంపై కళాజాత



మోమిన్‌పేటలో అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

మోమిన్‌పేట: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి సర్పంచ్ వడ్ల చంద్రయ్య అన్నారు. మోమిన్‌పేటలో మరుగుదొడ్ల అవసరాలపై కళాజాత బృందంతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాల అవగాహన కల్పిస్తున్న ఇంకా చైతన్యం రాకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం నిధులిస్తున్న మరుగుదొడ్లు నిర్మించుకొలేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా నిర్మించుకున్న వెంటనే రూ.12 వేలను లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. కళాకారులు బిక్షపతి ఆధ్వర్యంలో పాటల ద్వారా మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. తన కుటుంబ ఆరోగ్యంతో పాటు గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకుని, ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మూడెకరాల పంపిణీ ఎక్కడా?

మోమిన్‌పేట: ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూపంపిణీ పథకం ఏమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ్మరెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని ఇబ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఇబ్రాచిట్టంపల్లి కమిటీ అధ్యక్షుడిగా చందర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్, బూత్ కమిటీ అధ్యక్షుడిగా జైపాల్, యువజన కమిటీ అధ్యక్షుడిగా నాగరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుభాష్, గోవిందాపూర్ కమిటీ అధ్యక్షుడిగా గడీల గోపాల్ రెడ్డి, బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఖాజమియా, రైతు సంఘం అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, సర్పంచ్‌లు రత్నమ్మ, పోచయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాగ్దాద్, నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



నీటి వృథా.. పట్టదు వ్యథ



బషీరాబాద్ మండలం గంగ్వార్ గ్రామంలోని పశువుల తాగు నీటి తొట్టి దగ్గర నీరు వృథా అవుతోంది. గ్రామంలో తాగునీటి కోసం సరఫరా చేసే పైప్‌లైన్ నల్లాను తొట్టిలో వదిలేశారు. అయితే మూత బిగించక పోవడంతో నిరంతరం నీరు వృథాగా పోతున్నాయి. తొట్టి నుంచి పక్కనే ఉన్న ఓ పొలంలోకి నీళ్లు పారుతున్నాయి. పంచాయతీ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడంతో వేసవిలో తాగునీటి వ్యథ తప్పదని గ్రామస్తులు చెబుతున్నారు.

-బషీరాబాద్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

సమస్తం సమస్యలే..

పల్లెల్లో మౌలిక వసతులు కరువు
- లోపించిన పారిశుద్ధ్యం
- రోడ్లపైనే పారుతున్న మురుగు
- పట్టించుకోని పాలకులు
- ఇబ్బందుల్లో జనం

బషీరాబాద్: మండలంలోని పలు గ్రామాలలో కనీస వసతులు కరువయ్యాయి. ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. నేటికీ గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోవడంలేదు. ప్రజాప్రతినిధులు వసతుల కల్పించడంలో విఫలమవుతున్నారు. మండలంలోని కొర్విచెడ్, కొర్విచెడ్‌గని, క్యాద్గిర, నవల్గ, మాసాన్‌పల్లి, రెడ్డిఘణాపూర్, కంసాన్‌పల్లి, మైల్వార్, జలాల్‌పూర్, ఇస్మాయిల్‌పూర్‌తండా, కొత్లాపూర్ తదితర గ్రామాలలోని పలు కాలనీలలో సమస్యలు తాండవిస్తున్నాయి. ఇప్పటికీ అంతర్గత రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేయకపోవడంతో మురుగు నీరు రోడ్లపై పారుతోంది. చాలా సంవత్సరాల కిందట వేసిన రోడ్లు ఛిద్రమయ్యాయి. పారిశుద్ధ్యం లోపించడంలో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. తాగునీటి సరఫరా కూడా సక్రమంగా జరగడలేదు. పైప్ లైను మురుగు కాలువల గుండా వేయడంతో తాగునీరు కలుషితమవుతోందని కొత్లాపూర్ వాసులు చెబుతున్నారు.



జీవన్గీలో రోడ్డు పక్కన పేరుకున్న మురుగు



కొత్లాపూర్‌లో రోడ్డుపై నిలిచిన మురుగు నీరు



కంసాన్‌పల్లి (ఎం)లో కాలువ దుస్థితి



రెడ్డిఘణాపూర్‌లో...

న్యూస్ బాక్స్

6,7 తేదీల్లో యువజనోత్సవాలు

తాండూరు టౌన్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈనెల 6,7 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఏబీవీపీ నగర అధ్యక్షుడు నరహరిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 12వ తేదీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని వాలీబాల్, రన్నింగ్, లాంగ్‌జంప్, హైజంప్, త్రోస్ వంటి క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తిగత పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు రూ.2 వేలు, రూ.1500, రూ.1000 నగదు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే వాలీబాల్ ప్రథమ, ద్వితీయ జట్లకు రూ. 10 వేలు, రూ. 5వేల నగదును అందించనున్నట్లు తెలిపారు. మొత్తం 12 ఈవెంట్లలో జరుగనున్న పోటీల్లో పాల్గొన దలిచిన యువతీ, యువకులు ఆధార్‌కార్డుతో నేటి సాయంత్రంలోగా ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. అలాగే ఈనెల 6వ తేదీ ఉదయం 9గంటలకు లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుంచి తాండూరు వరకు 5కె రన్ నిర్వహించనున్నామన్నారు. ఈ మారథాన్ రేసులో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని, భాగ్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, కో కన్వీనర్ శివకుమార్, కార్యదర్శి నందీశ్వర్, నరేష్, సిద్ధు తదితరులు తెలిపారు.

మందకృష్ణను విడుదల చేయాలి

తాండూరు రూరల్: ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతగానో కృషి చేస్తున్న ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్‌కుమార్ మాదిగ డిమాండ్ చేశారు.గురువారం తాండూరు తహసీల్దార్ రాములును కలిసి వినతిపత్రం అందజేశారు. శాంతియుతంగా నిరాహార దీక్ష చేసేందుకు ప్రయత్నించిన మందకృష్ణను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో నర్సింహులు మాదిగ ఉన్నారు.

రేషన్ సరుకుల కోసం ఆందోళన



తహసీల్దార్ ఎదుటు ఆందోళన చేస్తున్న బెన్నూరు వాసులు

యాలాల: రేషన్ సరుకులను సక్రమంగా పంపిణీ చేయకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని బెన్నూరు వాసులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై గురువారం తహసీల్దార్ అశోక్‌కుమార్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలో దాదాపు 100 రేషన్ కార్డులకు సంబంధించి నవంబరు నెలలో రేషన్ సరుకులను డీలర్ పంపిణీ చేయలేదని తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. డిసెంబరు నెలలో మాత్రం 30 మందికి సరుకులను పంపీణీ చేశారని, మిగతా వారి విషయమై ప్రశ్నిస్తే పై నుంచి సరుకులు రాలేదని సమాధానమిచ్చినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఇలా రెండు నెలల నుంచి దాదాపు 70 రేషన్ కార్డులకు సంబంధించిన రేషన్ సరుకుల పంపిణీ సరిగ్గా జరగలేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై తహసీల్దార్ పూర్తి విచారణ చేపట్టి సరుకులు రానీ వారికి అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మట్టిని అమ్ముకుంటుండ్రు

పెద్దేముల్:


సంగారెడ్డి– పెద్దేముల్ ప్రధాన రోడ్డు మార్గంలోని బుద్దారం గ్రామం వద్ద బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. ఈ బ్రిడ్జి పనుల కోసం జేసీబీలతో రోడ్డును తవ్వుతున్నారు.అయితే సదరు కాంట్రాక్టర్ తవ్విన మట్టిని అక్రమంగా పొలాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెండు రోజులుగా మట్టి తవ్వి ఇతర పొలాలకు డబ్బులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయమై సంబంధిత ఆర్ అండ్‌బీ అధికారులకు విన్నవించినా స్పందించడంలేదన్నారు. పనుల వద్ద ఎలాంటి ప్రమాద సూచికలు కూడా ఏర్పాటు చేయాలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్న దృశ్యం

లోకల్ వాయిస్

లోపించిన పారిశుద్ధ్యం



బషీరాబాద్ మండలం నవల్గ గ్రామంలో పారుశుద్ధ్యం లోపించింది. ఇళ్ల మధ్య మురుగు పేరుకుపోతోంది. పందులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. నిలిచిన మురుగు నీటి వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగు పరిచాలి. పందులు రాకుండా చర్యలు తీసుకోవాలి.

– అవుదూత్‌రావు, నవల్గ, బషీరాబాద్

తాగునీరు కలుషితం



బషీరాబాద్ మండలం గంగ్వార్ గ్రామంలో తాగునీరు కలుషితమవుతోంది. తాగునీటి ట్యాంకు దగ్గర నీరు లీకేజీ అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ట్యాంకు చుట్టూ నాచు పట్టి ఉంది. కనీసం వారానికి ఒక సారి కూడా శుభ్రం చేయడంలేదు. అధికారులు స్పందించి నీరు కలుషితం కాకుండా చూడాలి.

– భీంశప్ప, గంగ్వార్, బషీరాబాద్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



హలో: శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
టైగర్ జిందాహే: శ్రీలక్ష్మీమహల్
11.30, 2.30, 6.30, 9.30
ఎంసీఏ: చంద్ర 11.00,
2.00, 6, 9.00
ఇఈ: శ్రీనివాస: 11.00, 2.00,
6.00, 9.00
నెపోలియన్: శివశక్తి:
11.00, 2.00, 6.00, 9.00

శివనామస్మరణే ముక్తికి మార్గం

- వీర తపస్వీ మునీంద్ర శివాచార్యస్వామి
- భక్తిశ్రద్ధలతో శివమాలధారణ

బషీరాబాద్:

శివనామ స్మరణే ముక్తికి మార్గమని కర్ణాటక రాష్ట్రం కట్టిమని హీరెమఠ్ హల్‌కట్టి పీఠాధిపతి వీరతపస్వీ మునీంద్ర శివాచార్య స్వామి అన్నారు. నిరంతరం సంసార సాగరంలో మునిగి యాంత్రిక జీవితం గుడుపుతున్న మనుషులకు శివ మాల ధారణతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న సర్పంచ్ దంపతులు



భిక్ష స్వీకరిస్తున్న మాలధారులు

గురువారం మండలంలోని నావంద్గీ కాగ్నానది ఒడ్డున గల సంగమేశ్వర ఆలయంలో భక్తులు శివమాల ధారణ చేశారు. ఈ సందర్భంగా ఫీఠాధిపతి మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా మనుషులంతా ఒక్కటే అని చాటిచెప్పుటకు శివమాల ధారణ చేసే భక్తులు గంధపురంగు వస్త్రాధరణ చేస్తారని అన్నారు. నియమ నిష్టలతో శివదీక్షను స్వీకరించడం వల్ల అంతా మంచే జరుగుతుందన్నారు. అనంతరం స్వామి చేతుల మీదుగా భక్తులు మాలధారణ చేశారు. అంతకు ముందు బషీరాబాద్ సర్పంచ్ జయమ్మ తన భర్త నర్సింహులుతో కలిసి శివలింగానికి అభిషేకం చేశారు. స్నేహ బోర్‌వెల్స్ వ్యాపారి శంభుస్వామి భక్తులకు అనదానం చేశారు.

కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మాధవరెడ్డి, శివప్ప, పూజారి సిద్దయ్య స్వామి, ఇందర్‌చెడ్ వెంకట్‌రెడ్డి, శివదీక్ష సమితి సభ్యులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

నేడు మండల సమావేశం

యాలాల: మండల సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీపీ సాయన్నగౌడ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి జిల్లా పరిషత్ అధ్యక్షురాలు సునీతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సమీక్ష సమావేశం ప్రారంభమవుతుందని, ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరుకావాలని కోరారు.

గ్రామాల్లో బీజేపీ పటిష్టతకు కృషి

తాండూరు టౌన్: నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బీజేపీని పటిష్ట పరుస్తామని తాండూరు అసెంబ్లీ కన్వీనర్ పూజారి పాండు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 7న పెద్దేముల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాదరావు, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్‌లు హాజరవుతారన్నారు. పార్టీ బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి మండలంలో నూతన కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ హవా కొనసాగుతుందని ఆయన అన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

వికారాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం హామీని పూర్తిగా మర్చిపోయిందన్నారు.

పాఠశాలల పనితీరు మారాలి: మంత్రి

తాండూరు రూరల్:

జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పీ.మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్లాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మయ్య పదవీ విరమణ కార్యక్రమాన్ని పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల్లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ, విద్యాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. హన్మయ్య చేసిన సేవలు మరవలేనివని కొనియాడారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటెపల్లి జనార్ధన్‌రెడ్డి, పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, అవధాని అంజయ్య, జిల్లా అధ్యక్షుడు శివకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు రవిగౌడ్, పీఆర్టీయూ తాండూరు శాఖ నాయకులు జైపాల్‌రెడ్డి, నాగప్ప, కిష్టప్ప, మొగులప్ప, లక్ష్మప్ప, మోహన్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, చెన్నయ్య, మాణిక్, శశిధర్, నర్సింలు పాల్గొన్నారు.



హన్మయ్యను సన్మానిస్తున్న మంత్రి, ఎమ్మెల్సీ

పేదలకు దుప్పట్లు పంపిణీ

తాండూరు రూరల్: మండలంలోని గోనూర్ అనుబంధ గ్రామం వీర్‌శెట్టిపల్లిలో వివేక్ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. వివేక్‌సేవా సమితి ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తికావడంతో వీర్‌శెట్టిపల్లి గ్రామంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పేద వృద్ధులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేశారు. వివేక్ సేవా సమితి ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివేక్ సేవా సమితి వ్యవస్థాపకులు వీరభద్రప్ప,అధ్యక్షులు మురళికృష్ణ, ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, విశ్రాంతి ఉపాధ్యాయులు సాయిరెడ్డి, యువకులు నర్సింహ, నరేష్, శ్రీనివాస్, వెంకటప్ప, రాఘవేంధర్‌లు పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కులవృత్తులపై విద్యార్థులకు అవగహన

తాండూరు: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు గ్రామీణ ప్రాంత సంప్రదాయంపై అవగహన కల్పించారు. గురువారం పలు గ్రామాలలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పనులకు సంభందించి చెరువులను పరిశీలించారు. కాకతీయుల కాలంలో గొలుసు కట్టు చెరువులుగా ఉండేవని, చెరువుల ద్వారా సాగు నీటితో పాటు పశుపక్షాదులన్నింటికీ చెరువులే ఆధారమని పాఠశాల చైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం కులవృత్తులపై అవగహన కల్పించారు. కుమ్మరులు కుండలు తయారు చేసే విధానాన్ని తిలకించారు. స్టీల్ పాత్రలు లేని రోజుల్లో మట్టి పాత్రలతోనే జీవనం సాగేదని వివరించారు. మట్టి ద్వారానే కుండలు, అటకలు, కాగులు, రంజన్‌లు, దీపాంతలతోపాలు పలు రకాల వస్తువులను తయారు చేసేవారని కుమ్మరి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పట్లోళ్ల సర్వోత్తంరెడ్డి, 6, 7 తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.





కుండలతయారీని పరిశీలిస్తున్న విద్యార్థులు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడుగురికి వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గురువారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దత్తు, ధారూర మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

నవాబుపేట ఎస్ఐగా నగేష్

నవాబుపేట: ఎస్ఐగా నగేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రవికుమార్ కొడంగల్‌కు బదిలీపై వెళ్లారు. ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నగేష్ బదిలీపై నవాబుపేటకు వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించి, విలేకరులతో మాట్లాడుతూ శాంత భద్రతలను కాపాడుతానన్నారు.

హలో సాక్షి..
వికారాబాద్ : 97053 48161
వికారాబాద్ అర్బన్ : 99598 42701
ధారూరు : 97053 47267
నవాబుపేట : 8978725066
మోమిన్‌పేట్ : 97053 47269
బంట్వారం : 99488 10667
మర్పల్లి : 95738 37413
అనంతగిరి : 99593 24600

సాక్షి వికారాబాద్
శుక్రవారం | జనవరి | 5 | 2018

మన వికారాబాద్



ఉత్పత్తిదారుల సంఘాలు ఏర్పాటు చేయాలి

- ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాల ఏర్పాటు
- పశు పోషణపై అవగాహన కార్యక్రమాలు
- ఐకేపీ డీపీఎం శ్రీనివాసులు



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం శ్రీనివాస్

మోమిన్‌పేట: గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఐకేపీ డీపీఎం శ్రీనివాస్ తెలిపారు. మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 15 నుంచి 20 మంది డ్వాక్రా సంఘాల సభ్యులతో మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘం, మహిళా పశుపోషణ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి సంఘంలో ఉన్న సభ్యులు సభ్యత్వ నమోదు కింద రూ.100లు, వాట మూలధనం రూ.500లు చెల్లించాలన్నారు. సభ్యులు సొంతంగా వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేందుకు ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఐకేపీ నుంచి సంఘాలకు రూ.25 వేలను అందిస్తుందన్నారు. రెండో విడతలో ఇంకో రూ.25 వేలను ఇవ్వడంతో వాటిని సంఘ సభ్యుల అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుందన్నారు. దీంతో పాటు సంఘం సభ్యులు రూ.లక్షలతో ఏదైనా ఒక యూనిట్ పెట్టుకొని ఆదాయ వనరులను పెంచుకొవచ్చని సూచించారు. పల్లే ప్రగతి కింద అధికారులు మహిళా రైతులకు అన్నివిధాల శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటారన్నారు. తీగ జాతి కూరగాయలు పండించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో సబ్సిడీపై పందిరిని వేయించుకునేందుకు నిధులు మంజూరుచేస్తుందన్నారు. ఇప్పటికే జిల్లాలో 164 మహిళ రైతు సంఘాలు, 44 మహిళ పశు పోషణ సంఘాలను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ఆనంద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



మర్పల్లి: మండలంలోని వీర్లపల్లిలో ఒక రైతు పొలం వద్ద విద్యుత్ స్తంభం బావిలోకి ఒరిగి ప్రమాదకరంగా మారింది. ఈ విషయమై విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని, ఎలాంటి ప్రమాదం జరగక ముందే ఈ స్తంభాన్ని తొలిగించి, కొత్తది ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

సీపీఎస్ రద్దుకు కృషి: ఎంపీపీ



క్యాలెండర్ విడుదల చేస్తున్న ఎంపీపీ తదితరులు

మోమిన్‌పేట: ఉద్యోగుల పట్ల శాపంగా మారిన సీపీఎస్ రద్దు కోసం తనవంతు కృషి చేస్తానని ఎంపీపీ నిఖితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డితో కలిసి టీయూటీఎఫ్ వార్షిక క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని ప్రవేశపెట్టాలన్నారు. ఈ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. కొన్నేళ్లుగా కొనసాగుతున్న సీపీఎస్ రద్దుకు ఉపాధ్యాయ సంఘాలు తీవ్రమైన కృషి చేస్తున్నాయన్నారు. మండల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, ఎంఈఓ శంకర్, ఎస్‌టీఓ గణేశ్, టీయూటీఎఫ్ మోమిన్‌పేట, బంట్వారం మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సమ్మయ్య, డి.రమేశ్, సుదర్శన్, జిల్లా ఉపాధ్యక్షుడు దేవ్యానాయక్, కార్యదర్శి దేవయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వై.రాజ్‌కుమార్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీశైలం ముదిరాజ్, ఉపాధ్యాయులు దశమణి, ప్రభాకర్, మేఘమాల, అశోక్, మల్లేశం, వెంకటయ్య, సుజాత, పాండు, రమేశ్, వెంకటచారీ, శంకర్, శ్రీనివాస్, ప్రభయ్య, నాగేశ్వర్, రాఘవేందర్, మొగులయ్య, కృష్ణవేణి, యశోద, లక్ష్మి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డివైడర్ ఏర్పాటు చేయాలి



అనంతగిరి: వికారాబాద్‌లోని ప్రధాన రోడ్డులో తాత్కలింకంగానైనా డివైడర్ ఏర్పాటు చేయాలి. డివైడర్ సగం దూరం ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డివైడర్ ఏర్పాటుతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. ఈ విషయంలో ఉన్నతాధికారులు తగిన చొరవ చూపి డివైడర్లు ఏర్పాటు చేయాలి.

- అంజయ్య, వికారాబాద్

పార్కులు అభివృద్ధి చేయాలి



అనంతగిరి: వికారాబాద్‌లోని పార్కులను మున్సిపల్ పాలకవర్గం అభివృద్ధి చేసే లా దృష్టి సారించాలి. పార్కులు అభివృద్ధి కాకపోవడంతో కాలనీల్లో పిల్లలు ఆడుకోలేని దుస్థితి నెల కొంది. పార్కుల్లో పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు అందించాలి. వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయడంతో వాకింగ్ చేయడానికి అవకాశం ఉంటుంది.

- సుజిత్ మఠంలా, వికారాబాద్

న్యూస్ బాక్స్

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

అనంతగిరి: వికారాబాద్ నియోజకవర్గంలోని సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఏడుగురికి వచ్చిన ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గురువారం తన క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకులు దత్తు, ధారూర మండల అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేట ఎస్ఐగా నగేష్



నవాబుపేట: నవాబుపేట ఎస్ఐగా నగేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ రవికుమార్ కొడంగల్‌కు బదిలీపై వెళ్లారు. వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ నగేష్ బదిలీపై నవాబుపేటకు వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించి, విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంత భద్రతలను కాపాడుతానన్నారు. మండల ప్రజలు తమకు సహకరించాలని కోరారు. మండలంలో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే 100కుగానీ, తమకుగాని సమాచారం ఇవ్వాలన్నారు. నిత్యం వాహనాల తనిఖీ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండా అవగాహణ కార్యక్రమాలు చేపడుతామన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం

వికారాబాద్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ద్వితీయ మహాసభలను స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వస్తే కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని చెప్పిన టీఆర్ఎస్ ప్రభుత్వం హామీని పూర్తిగా మర్చిపోయిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, వసతిగృహాల్లో కనీస వసతులకు నోచుకోవడం లేదన్నారు. వసతిగృహాల్లోని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ప్రభుత్వానికి చెలనం లేదని ఆరోపించారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థులకు ఏటేటా ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం రెండేళ్లుగా ఇవ్వడంలేదన్నారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉపకార వేతనాల నిధులను ప్రభుత్వం పక్కదోవ పట్టిస్తున్నట్లు ఆరోపించారు.ఫీజ్ రీయంబర్స్‌మెంట్‌ను నమ్ముకొని ఇంజినీరింగ్ కళాశాల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వారి చదువులు ప్రశ్నార్థకంగా మారాయన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నట్లు తెలిపారు. విద్యా సమస్యలపై ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యదర్శి రామక్రిష్ణ, సతీష్, అనీల్, రఘు, హరీందర్, ప్రవీన్, నాగవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



హలో: ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీఏ : సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00

ఎంసీఏ :శాంత్‌మహల్ (తాండూరు)
11.00, 2.00, 6.00, 9.00



రోడ్డుకు ఎత్తులో మ్యాన్‌హోల్

అనంతగిరి: వికారాబాద్‌లోని అనంతగిరిపల్లిలో అండర్ డ్రైనేజ్ మ్యాన్‌హోల్స్ రోడ్డుకు ఎత్తుగా ఉండడంతో వాహణదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అక్కడ ప్రయాణించే సమయంలో ఆదమరిస్తే ఇక వాటికి ఢీకొట్టడమే. అధికారులు వెంటనే సీసీ రోడ్డు వేస్తేనే ఈ మ్యాన్‌హోల్స్ రోడ్డుకు దిగువగా వెళ్లే అవకాశం ఉంటుంది.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



బంట్వారం: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న విశ్వం పంతులు



నవాబుపేట: క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ధారూరు: మండల కార్యాలయంలో పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంపీపీ ఉమా పార్వతి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూ మండల శాఖ అధ్యక్షుడు సతీష్‌కుమార్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఆయుత ధర్మ దీక్ష పోస్టర్ విడుదల

ధారూరు: మండల కార్యాలయంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను ఎంపీప ఉమాపార్వతి విడుదల చేశారు. ఈ నెల 7న గజ్వేల్‌లో జరిగే ఆయుత ధర్మ దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ, పీఆర్‌టీయూ సంఘాల నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబు సింగ్, సూపరింటెండెంట్ విజయలక్ష్మి, పీఆర్‌టీయూ, టీఎస్‌సీపీఎస్‌ఈయూ సంఘాల నాయకులు సతీష్‌కుమార్, మల్లికార్జున్, గోవర్ధన్‌రెడ్డి, రాఘవేందర్, ఎన్.ధన్‌రాజ్, బాలయ్య, వెంకటయ్య, అర్చన, కృష్ణమూర్తి, జలీల్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట: గజ్వేల్‌లో ఈ నెల 7న నిర్వహించనున్న ఆయుత ధర్మ దీక్షను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మండలాధ్యక్షుడు ముస్తఫా అన్నారు. మండల ఎంపీడీఓ కార్యాలయంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డీ అనిత, ఎంఈఓ గోపాల్, టీఎస్‌సీపీఎస్ ఈయూ కార్యదర్శి రవీందర్, ఉపాధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

బంట్వారంలో..

బంట్వారం: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను బార్వాద్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం కోట్‌పల్లి మండల కమిటీ ప్రధాన కార్యదర్శి విశ్వంపంతులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, అనంతపద్మనాభరావు, నర్సింలు, జనార్దన్‌రెడ్డి, నారాయణ పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

6న మండల సర్వ సభ్య సమావేశం

నవాబుపేట: ఎంపీపీ పాండురంగారెడ్డి అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్తయ్య తెలిపారు. ఈ సమావేశానికి గౌరవ సభ్యులు, సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు, కార్యదర్శులు, ఏఈలు హాజరుకావాలని ఆయన కోరారు.

నవాబుపేట ఇన్‌చార్జీ ఎంపీడీఓగా సత్యయ్య

నవాబుపేట: నవాబుపేట ఎంపీడీఓ ప్రమీల సెలవుపై వెళ్లారు. దీంతో నవాబుపేట ఎంపీడీఓ బాధ్యతలను వికారాబాద్ ఎంపీడీఓ సతయ్యకు ఇన్‌చార్జీ (అదనపు బాధ్యతలు) బాధ్యతలు అప్పగించారు. దీంతో ఈ నెల 20 వరకు ఎంపీడీఓగా సత్యయ్య విధులు నిర్వహించనున్నారు.

ధారూరు మండల సూపరింటెండెంట్‌గా విజయలక్ష్మి



ధారూరు: మండల సూపరింటెండెంట్‌గా విజయలక్ష్మి గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆమెను మండల సూపరింటెండెంట్‌గా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఆమె ఫారిన్ సర్వీస్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించింది. టెన్యూర్రై రంగారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో రిపోర్టు చేశారు. ఈ పోస్టు చాలా కాలంగా ఖాళీగానే ఉంది.

ఇంటర్వ్యూ

దత్తాత్రేయరాజ్

ఎంపీడీఓ, మర్పల్లి



అంశం: మరుగుదొడ్ల నిర్మాణం

ప్రశ్న: స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ఎన్ని గ్రామాలు తీసుకున్నారు?

జవాబు: మండలంలోని 19 పంచాయతీలు వాటి అనుబంధ గ్రామాలు 16 కలిపి 35 గ్రామాలను తీసుకున్నాం.

ప్రశ్న: మండలంలో ఇంకా ఎన్ని మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉంది?

జవాబు: మండలంలోని 19 పంచాయతీలకుగాను 5,545 మరుగుదొడ్లు నిర్మించుకోవాల్సి ఉంది.

ప్రశ్న: ఇప్పటి వరకు ఎన్ని మరుగుదొడ్లు నిర్మించుకున్నారు?

జవాబు: మండలంలో తమ సిబ్బంది ఇటీవల చేపట్టిన సర్వే ప్రకారం 4,132 మరుగుదొడ్లు నిర్మించుకున్నారు. ఇందులో వివిధ రకాల ప్రభుత్వ పథకాల కింద 1,864 మరుగుదొడ్ల నిర్మించుకున్నారు.

ప్రశ్న: స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్డి నిర్మించుకుంటే ఎన్ని నిధులు ఇస్తారు?

జవాబు: మరుగుదొడ్డి నిర్మించుకుంటే రూ.12 వేలు ఇస్తారు.

ప్రశ్న: అడ్వాన్సుగా డబ్బులు తీసుకోవచ్చా?

జవాబు: అడ్వాన్సుగా తీసుకునేందుకు వీలులేదు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద మరుగుదొడ్లు నిర్మించుకుంటే సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు (ముగ్గురు) పేరిట ముందుగానే డబ్బులు జమచేస్తాం. రెండు గుంతలు తీసి ఫోటో ఆన్‌లైన్‌లో అప్‌లోడ చేస్తే రూ.6 వేలు ఇస్తాం.

ప్రశ్న: స్వచ్ఛ భారత్ విజయవంతం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: స్వచ్ఛ భారత మిషన్ విజయవంతం కావాంటే ప్రతీ గ్రామంలో 100 శాతం మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నదే ముఖ్య ఉద్దేశం. అందుకు గాను ఇప్పటికే ప్రతి గ్రామంలో మూడు కమిటీలు వేశాం. ఇందులో ప్రచార కమిటీ, మెటీరియల్ కొనుగోలు కమిటీ, నిర్మాణ పనుల పరిశీలన కమిటీలు పనిచేస్తాయి.

ప్రశ్న: మండలంలో ఓడీఎఫ్ గ్రామంగా ఏమైనా ప్రకటించారా?

జవాబు: మండలంలోని పెద్దాపూర్ పంచాయతీని ఓడీఎఫ్ గ్రామంగా ప్రకటించాం.

– మర్పల్లి

మరుగుదొడ్డి తప్పనిసరి



అవగాహన కల్పిస్తున్న కళాజాత బృందం

మోమిన్‌పేట: ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి తప్పనిసరి సర్పంచ్ వడ్ల చంద్రయ్య అన్నారు. మోమిన్‌పేటలో మరుగుదొడ్ల అవసరాలపై కళాజాత బృందంతో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి ఉండాల్సిన అవసరముందన్నారు. ప్రజలకు ప్రభుత్వం అన్ని విధాల అవగాహన కల్పిస్తున్న ఇంకా చైతన్యం రాకపోవడం విడ్డూరమన్నారు. ప్రభుత్వం నిధులిస్తున్న మరుగుదొడ్లు నిర్మించుకొలేకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా నిర్మించుకున్న వెంటనే రూ.12 వేలను లబ్ధిదారులకు అందిస్తుందన్నారు. కళాకారులు బిక్షపతి ఆధ్వర్యంలో పాటల ద్వారా మరుగుదొడ్లపై అవగాహన కల్పించారు. తన కుటుంబ ఆరోగ్యంతో పాటు గ్రామస్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతిఒక్కరూ మరుగుదొడ్డిని నిర్మించుకుని, ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంటు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీలకు మూడు ఎకరాలేదీ?

మోమిన్‌పేట: ఎస్సీ, ఎస్టీలకు మూడెకరాల భూ పంపిణీ పథకం ఏమైందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మండలంలోని ఇజ్రాచిట్టంపల్లి, గోవిందాపూర్ గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలను గురువారం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్‌ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు మూడు ఎకరాల భూ పంపిణీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ఓట్లు వేయించుకుని ప్రస్తుతం మొండి చెయ్యి చూపిందన్నారు. ఇజ్రా చిట్టంపల్లి కమిటీ అధ్యక్షుడిగా చందర్ నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ నాయక్, బూత్ కమిటీ అధ్యక్షుడిగా జైపాల్, యువజన కమిటీ అధ్యక్షుడిగా నాగరాజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా సుభాష్, గోవిందాపూర్ కమిటీ అధ్యక్షుడిగా గడీల గోపాల్‌రెడ్డి, బీసీ సెల్ కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ కమిటీ అధ్యక్షుడిగా ఖాజమియా, రైతు సంఘం అధ్యక్షుడిగా రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గోవింద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు శంకర్, సర్పంచ్‌లు రత్నమ్మ, పోచయ్య, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బాగ్దాద్, నాయకులు వెంకట్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కమిటీని ఎంపిక చేస్తున్న నర్సింహ్మారెడ్డి